ఐఏఎస్ సాధించిన బుద్ధి అఖిల్ కు అభినందన వెల్లువ



నవతెలంగాణ-కొండపాక

సివిల్స్ 321 ర్యాంకు సాధించిన కొండపాక కు చెందిన బుద్ధి అఖిల్ ను పలువురు ఘనంగా సత్కరించారు. ఐఏఎస్ సాధించి మొదటిసారిగా తన సొంత గ్రామమైన కొండపాకకు అఖిల్ ఆదివారం సాయంత్రం చేరుకున్నాడు. అఖిల్ వచ్చిన విషయాన్ని తెలుసుకున్న ఆయన చిన్ననాటి స్నేహితులు, యువకులు, వివిధ పార్టీల నాయకులు, యాదవ సంఘం సభ్యులు అఖిల్ కు స్వాగతం పలికి ఘనంగా సత్కరించి అభినందించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సత్కరించారు. అలాగే వడ్డెర సంక్షేమ సంఘం నాయకుడు రేపాక స్వామి లతోపాటు యువకులు సత్కరించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అఖిల్ ను అభినందించారు. గ్రామస్థాయి నుంచి ఐఏఎస్ కు ఎదిగిన అఖిల్ ను పలువురు అభినందించారు.

సహజ యోగ ధ్యానం వల్ల ఎన్నో ప్రయోజనాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

సహజ యోగ ధాన్యం చేయడం ద్వారా ఆత్మ సాక్షాత్కారమును పొందవచ్చని రాష్ట్ర కో-ఆర్డినేటర్ క్రిష్ణప్రసాద్ అన్నారు. ఆదివారం సంగారెడ్డిలోని శిశుమందిర పక్కన ఉన్న ఆశ్రమంలో సహజ యోగ ధాన్య అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతాజీ నిర్మలాదేవి 1970లో సహజ యోగ ధ్యానమును ఆవిష్కరించారని తెలిపారు. ఎందరో సాధువులు, మునులు కష్టపడి సాధించగల్గిన శక్తిని నిర్మలాదేవి అతి సులువుగా ప్రజలందరికీ కల్గు చేస్తున్నారన్నారు. 120 దేశాల్లో లక్షలాది మంది సహజ యోగ ధ్యానం వల్ల ప్రయోజనాలు పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ వీరేంద్రప్రసాదర్, సెంటర్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

హత్య కేసులో 9 మందిపై కేసు

నవతెలంగాణ-కల్హేర్

ఓ హత్య కేసులో తొమ్మిది మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కాంగ్టి సర్కిల్ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. సిర్గాపూర్ మండల గ్రామ శివారులోని సింగర్ బొగుడతాండాలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద రోడ్డు మంజూరు అయింది. ఈ రోడ్డు నిర్మాణంలో కొంత సామాగ్రి మిగులుబాటు కాగా పంపకం చేసుకునేందుకు వాటాదారులు శనివారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఇరువర్గాల మధ్య మాటామాటా పెరిగి ఘర్షణకు దారి తీసింది. ఈ ఘర్షణలో శ్రీను నాయక్ తీవ్రంగా గాయపడగా స్థానికులు నారాయణఖేడ్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు మెరుగైన చికిత్స నిమిత్తం సంగారెడ్డి ఆసుపత్రికి సిఫారసు చేశారు. ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలో శ్రీను నాయక్ మృతి చెందాడు. మృతుడి తండ్రి వడిత్య పండరి ఫిర్యాదు మేరకు దాడి చేసిన రాజుతో పాటు ఎనిమిది మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. తాండాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ పికెట్ ఏర్పాటు చేసినట్లు సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

న్యాల్కల్ మండలంలో నేటి నుంచి బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-న్యాల్‌కల్

జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నేటి(సోమవారం) నుంచి మండలంలో నిర్వహించనున్నట్టు డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రవీందర్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రచారం సాగుతుందన్నారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు, జహీరాబాద్ సమన్వయ కర్త దేవి ప్రసాద్ పాల్గొంటారన్నారు. కాబట్టి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రావాలని ప్రచారానికి సిద్ధం ఉండాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో భాస్కర్, ప్రవీణ్, సుధాకర్ రెడ్డి, భూమా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ సమ్మర్ క్యాంప్ ప్రారంభోత్సవం



నవతెలంగాణ -గజ్వేల్

హెచ్ సిఏ మెదక్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సహకారంతో గజ్వేల్ నియోజకవర్గ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు హరిచంద్ర ప్రసాద్ సారధ్యంలో క్రికెట్ సమ్మర్ క్యాంపును గజ్వేల్ సీఐ సైదా అదనపు సీఐ ముత్యం,జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు వారితో కలిసి క్యాంపును ప్రారంభించారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో సమ్మర్ క్యాంపు కార్యక్రమంలో మాట్లాడుతూ యువ క్రీడాకారులు సమ్మర్ క్యాంపును వినియోగించుకొని ముందుకు సాగాలని యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి పెంపొందించడమే కాక మనిషికి, మనిషికి మధ్య ప్రేమానురాగాలు పెంచుతాయన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి దురాలవాట్లకు దూరంగా ఉంటు స్నేహపూర్వకం ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు సీఐ ముత్యం,జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు, క్రికెట్ అసోసియేషన్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు హరిచంద్రప్రసాద్, లయన్స్ అఫ్ స్నేహ అధ్యక్షులు శ్రీనివాస్,గజ్వేల్ అసోసియేషన్ సభ్యులు బాకీ స్వామి, గౌస్, లతీఫ్ ఖాన్ . రవి.గోపి, భాస్కర్, శ్రీను, ఖాజాపాషా క్రాడాకారులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

వివాహ మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆది వారం పొన్నాల ముదిరాజ్ ఫంక్షన్ హల్ లో తొగు ట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, ముదిరాజ్ మహాసభల అధ్యక్షుడు ఉల్లెంగల సాయి ముదిరాజ్ బంధువు రాకేష్-రమ్య వివాహానికి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాంధారి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, మాజీ సర్పంచ్ చెరుకు విజయ్ రెడ్డి(అమర్), చెరుకు నరేష్ రెడ్డి, తుక్కపూర్ గ్రామ అధ్యక్షులు బర్రెంకల స్వామి, నిజాం కాలెజ్ ఎస్ఎస్యుఐ జనరల్ సెక్రటరీ బర్రెం కల రాజు, నాయకులు పంది నర్సింలు, బర్రింకల యాదయ్య, అజయ్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై ఆరబోసిన ధాన్యంతో.. బైక్‌పై నుంచి వ్యక్తి మృతి



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

రోడ్డుపై ఆరబోసిన ధాన్యం వల్ల బైక్ మీది నుంచి పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల గ్రామ శివారులో ఆదివారం జరిగింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. దుబ్బాక మండలం అప్పనపల్లి గ్రామానికి చెందిన దుబాసి భాను(24) ప్రయివేట్ ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం తిమ్మాపూరులో తన చెల్లె రిసెప్షన్ ముగించుకొని తిరిగి తిమ్మాపూర్ నుంచి తోర్నాల మీదుగా అప్పన్నపల్లికి వెళ్తున్నాడు. అయితే తోర్నాల గ్రామ శివారులో వాసరి యాదయ్య, వాసూరి తిరుపతి అనే ఇద్దరు రైతులు వరిధాన్యాన్ని రోడ్డుపై ఆరబోసి టార్పలిన్ కప్పి పెద్ద బండరాళ్లతో రక్షణగా ఏర్పాటు చేశారు. రాత్రి సమయం కావడంతో.. దుబాసి భాను ఈ ధాన్యాన్ని ఢీకొట్టి బండ రాళ్లపై పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని సీఐ శ్రీను సందర్శించి పరిశీలించారు. ఎలాంటి సూచికలు ఏర్పాటు చేయకుండా తన తమ్ముడి మృతికి కారకులైన రైతులపై చటపరమైన చర్యలు చేపట్టాలని మృతుని అన్న ప్రశాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఏఎస్ఐ పోచగౌడ్ తెలిపారు. రోడ్లపై ధాన్యం అరబోస్తే చట్టపరమైన చర్యలు చేపడుతామని సీఐ శ్రీను హెచ్చరించారు.

అప్పుల బాధతో మహిళా ఆత్మహత్య

నవతెలంగాణ-నంగునూరు

అప్పుల బాధ భరించలేక, భర్త గొడవ పెరగడంతో మనస్తాపానికి గురై ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్నది. ఈ ఘటన నంగునూర్ మండలం మగ్దుంపూర్ గ్రామంలో ఆదివారం జరిగింది. రాజగోపాల్ పేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మగ్దుంపూర్ గ్రామానికి చెందిన ఓరుగంటి సిద్ధవ్వ(45), మల్లేశం దంప తులు నాలుగేండ్ల క్రితం తమ కూతురి వివాహానికి రూ.15లక్షలు అప్పు చేశారు. ఈ అప్పు విషయంలో భార్యాభర్తల మధ్య తరచూ గొడవ జరుగుతుండేది. కాగా ఈనెల 21న కూడా మరోమారు గొడవ జరగ్గా.. సిద్ధవ్వ పురుగుల మందు తాగిం ది. గమనించిన ఆమె కుమారుడు, భర్త ఇద్దరు కలిసి ఆటోలో సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న ఆమె పరిస్థితి విషమించి ఆదివా రం మృతి చెందింది. మృతురాలి కుమారుడు ఫిర్యాదు మేరకు రాజగోపాల్‌పేట ఎస్ఐ భాస్కర్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-హవేలిఘనపూర్

గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈఘటన హవేళీఘనపూర్ మండలం వాడి గ్రామంలో ఆదివారం జరిగింది. ఎస్సై ఆనంద్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. వాడి గ్రామానికి చెందిన ఇమ్మడి ఏసు(30) కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని భార్య సుమలత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఓటేద్దాం..!

కొత్త ఓటరు, ఓటు హక్కు వినియోగంపై విస్తృత ప్రచారం

- ప్రతీ ఒక్కరు ఓటేసేలా అవగహన కార్యక్రమాలు
- సంచార కళా బృందాల ప్రచారం
- ఎండ్ల బండ్ల ర్యాలీలు, రన్‌కె కార్యక్రమాలు
- దివ్యాంగులకు ప్రత్యేకంగా సాక్ష్యం యాప్
- సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం
- వంద శాతం పోలింగ్ జరగాలి: కలెక్టర్ క్రాంతి వల్లూరు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజల కోసం ప్రజల చేత ప్రభుత్వాలను ఎన్నుకోబడే ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో కీలకమైంది. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదవ్వడం కనీస బాధ్యత. ఓటు కల్గి ఉండడం హక్కు. పోలింగ్ రోజున ఓటు వేసి ఆ హక్కును వినియోగించుకోవడం ప్రతి పౌరుడి విధి. ఈ ప్రక్రియ ఎంత చైతన్యంగా జరిగితే ప్రజాస్వామ్యం అంత పరిరక్షించబడుతుందంటారు. అందుకే ఎన్నికల ప్రక్రియకు ముందే ఓటు నమోదు గురించి అధికార యంత్రాంగం విస్తృతంగా ప్రచారం చేసింది. ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కూడా వినియోగించుకోవాలంటూ అవగహనా కార్యక్రమాలు నిర్వహిస్తుంది. పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల కమిషన్ అనేక సదుపాయాల్ని కల్పిస్తుంది. సాంకేతికతను ఉపయోగంలోకి తెచ్చి ఓటరుకు సౌకర్యవంతంగా ఉండేందుకు ప్రత్యేకంగా కొన్ని యాప్‌ల్ని కూడా అందుబాటులోకి తెచ్చింది. పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ఓటరు చైతన్య కార్యక్రమాలు చేపట్టి మొబైల్ కళా బృందాల ద్వారా ప్రచారం చేయిస్తుంది. జిల్లా ఎన్నికల అధికారుల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహిస్తున్నారు.

ఓటు హక్కు వినియోగంపై ప్రచారం..

ఎన్నికల సంఘం ఎంత పారదర్శకంగా పనిచేస్తే ప్రజాస్వామ్య వ్యవస్థ అంత పటిష్టమవుతుంది. ఎన్నికల నిర్వహణ ప్రక్రియే కాదు ఓటరు నమోదు, ఓటరును ఓటు వేసేలా చేయడం కూడా ఎన్నికల సంఘం తన బాధ్యతగా గుర్తించాలి. అందుకే సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో ఎన్నికల సంఘం అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచాలనే ఉద్దేశంతో వివిద రూపాల్లో ఓటు హక్కు విని యోగం గురించి అవగహన కల్పిస్తోంది. ఎన్నికల షెడ్యూల్ రాక ముందు కొత్తగా ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కల్గి ఉండాలనే ఉద్దేశంతో ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయాల వద్ద ప్రత్యేక కౌంటర్లు పెట్టి ఓటు నమోదు కార్యక్రాన్ని నిర్వహించారు. ఆన్‌లైన్‌లోనూ విస్తృతంగా ఓటరు నమోదు కోసం ప్రచారం, అవగహనా కార్యక్రమాలు చేపట్టారు. యువ ఓటర్ల నమోదు కార్యక్రమం వల్ల అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఓటర్ల సంఖ్య విపరీతంగా పెరిగింది. ఓటర్ల తుది జాబితాలు విడుదలయ్యాక ప్రతి ఓటరూ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగహనా కార్యక్రమాలు ప్రారంభించారు. పోలింగ్ శాతాన్ని పెంచేందుకు వివిద రూపాల్లో కార్య క్రమాలు చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్, జహీరాబాద్ ఎన్నికల రిటర్ని ంగ్ అధికారి క్రాంతి వల్లూరు ఎడ్ల బండ్లతో ఓటు హక్కు వినియోగంపై అవగహనా ర్యాలీ నిర్వహించారు. మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల వ్యాప్తంగా ప్రత్యేక కళాబృందాలు ఏర్పాటు చేశారు. ఆటా-పాటల ద్వారా ఓటు హక్కుపై చైతన్య పరుస్తున్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలు..

ముఖ్యంగా పోలింగ్ కేంద్రాలకు ఓటర్లను రప్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలు కల్పిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లోనే పోలింగ్ కేంద్రాల్లో నీళ్లు, నీడ సదుపాయం కల్పించారు. అలాగే వికలాంగులు, వృద్ధులకు ఇబ్బంది లేకుండా ర్యాంప్‌లు, వీల్ చైర్స్ ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికల్లోనూ అలాంటి సదుపాయాలుండేలా చూస్తున్నారు. వీటితో పాటు సర్వీస్ ఓటర్లందరికీ బ్యాలెట్ సదుపాయం కల్పించారు. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే సిబ్బంది, ఆర్టీసీ, పోస్టల్, రైల్వే ప్రభుత్వ ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది, మీడియాలో పనిచేసే డీపీఆర్ఓ నుంచి అక్రిడియేషన్ కార్డు పొందిన జర్నలిస్టులకు కూడా బ్యాలెట్ ఓటింగ్‌కు సదుపాయం కల్పించారు.

దివ్యాంగులకు సాక్ష్యం యాప్..

దివ్యాంగులైన ఓటర్లు ఓటింగ్ కోసం పోలింగ్ కేంద్రాల వద్దకెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొవాలి. ఓటు ఏ పోలింగ్ బూత్‌లో ఉన్నదో తెల్వక, అక్కడికి ఎలా వెళ్లాల్లో వీల్లేక, పోలింగ్ కేంద్రానికి వెళ్లినా ఓటేసేందుకు ఇబ్బందులు పడాల్సి వచ్చేది. దీంతో దివ్యాంగులకు వీలుగా వీల్ చైర్స్‌ను అందుబాటులో ఉంచుతున్నారు. ప్రతీ అసెంబ్లీ నియోజవకర్గంలో ఒకటి దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాన్ని ఏ ర్పా టు చేస్తున్నారు. ఎన్నికల సంఘం సాంతికేత‌ను అందుబాటులో తెస్తూ దివ్యాంగుల కోసం సాక్ష్యం యాప్ ను పెట్టింది. ఓటు హక్కు ఉన్న దివ్యాంగులు ప్లేస్టోర్‌లోకి వెళ్లి సాక్ష్యం యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. అందులో అత ని వివరాల్ని నమోదు చేసి రిజిస్టర్ చేసుకోవాలి. ఓటు ఏ పోలి ంగ్ కేంద్రంలో ఉన్నదనే సమాచారం తెల్సుకోవచ్చు. ఇంటి వద్దే ఓటు వేసేందుకు వీలుగా అధికారులకు సమాచారం ఇస్తే ఆ సదుపాయం కూడా కల్పిస్తారు. ఆ యాప్‌లో ఏవైన ఎన్నికలకు సంబంధించిన సమస్యలున్నా పిర్యాదు చేయవచ్చు.



వందశాతం పోలింగ్ జరగాలి



ఓటరు చైతన్యవంతం అవ్వాలి. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైనది. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి. అందరూ పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు తరలాలి. వందశాతం పోలింగ్ జరగాలి. స్థానిక సంస్థల్లోనే కాదు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లోనూ పోలింగ్ శాతం వంద శాతం జరగాలి. అందుకే ఓటు హక్కు వినియోగంపై చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తు న్నాం. ప్రతి ఒక్కరూ మే 18న ఓటు హక్కును వినియోగించుకోవాలి.

– క్రాంతి వల్లూరు, ఎన్నికల రిటర్నింగ్ అధికారి

యువత అన్ని రంగాల్లో రాణించాలి

- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలో ఆదివారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డినూతన టీ పాయింట్ ప్రారంభించారు. తదనంతరం ఆయన యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగాలే లక్ష్యంగా కష్టపడుతూ తగిన ఫలితం రాలేదని ఆందోళనపడకుండా ప్రాంతాలకు అనుకూలంగా వ్యాపారాల్లో రాణించవలసిన అవసరం ఎంతగానో ఉన్నదన్నారు ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఉద్యోగం వైపు వెళ్తుంటే ఉద్యోగాలు రాక నిరాశకు గురై చాలామంది యువత ఆత్మహత్య చేసుకున్నట్లు పత్రికల్లో చూస్తున్నావన్నారు. అలా కాకుండా మన దుబ్బాక నియోజకవర్గం యువత మరింత చైతన్యమై చిన్న చిన్న వ్యాపారాలో సైతం రాణించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగం కు నెలసరి వేతనంపై ఆధారపడి జీవించాలన్నారు కానీ వ్యాపారమైతే ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కువ డబ్బులను సంపాదించుకుని అవకాశం మన కళ్ళ ముందు ఉన్నప్పటికీ మనం గమనించకపోవడం బాధాకరమన్నారు మా చిన్నతనములో హైదరాబాదుకు తక్కువ వేతనాలకు ప్రైవేటు దుకాణాల్లో జీతాలు ఉన్న యువకులు నేడు వందల మంది యువతరానికి దిక్సూచిగా వ్యాపారంగంలో మంచి ఫలితాలను రాణిస్తున్నారు. అదే మార్గంలో నక్క సురేష్ దొమ్మాటలో తన వ్యాపారాన్ని వేగవంతం చేసి దౌల్తాబాద్ మండలానికి దిక్సూచిగా నిలువాలన్నారు. అదేవిధంగా దొమ్మాట గ్రామానికి చెందిన కొంతమంది యువత కేవలం టీ కోసమే గజ్వేల్ పట్టణానికి పోయి వారి అమూల్య సమయాన్ని వృధా చేసుకోవడం సరికాదన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంత యువకులకు మంచి భవిష్యత్తు ఉండాలంటే చెడు వ్యసనాలకు వెళ్లకుండా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి తనయుడైన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి, మండల అధ్యక్షులు సయ్యద్ రహీమొద్దీన్, మండల యువజన అధ్యక్షులు నర్రా రాజేందర్, డబ్బా ప్రశాంత్, శ్రీను, స్వామి,రాజు,అంజి,విష్ణు,వెంకన్న, భిక్షపతి, గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్

నవతెలంగాణ-మిరుదొడ్డి

దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి ఎంపీటీసీ సుతారి నర్సింలు కూతురు వివాహానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్‌రెడ్డి, మనోహర్‌రావు జెడ్పీటీసీ లక్ష్మీ లింగం భాస్కరాచారి, సత్యనారాయణ కోఆప్షన్ సభ్యులు హైమద్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మిరుదొడ్డి

రుద్రారం గ్రామంలో ఇటీవలే విద్యుత్ షాక్ తో మృతి చెందిన ఎద్దు నర్సింలు కుటుంబాన్ని గ్రామ మాజీ ఉపసర్పంచ్ గురుక పరుశరాములు పరామర్శించారు మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు గ్రామస్తులు మృతుని కుటుంబానికి పరశురాములు 50 కేజీల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తంగళ్లపల్లి భైరవ చారి, దీపంపల్లి కనకయ్య, పాలమాకుల అరుణ్ కుమార్ ,బిట్లా పరశురాములు, శేరి నాగరాజు, వాసరి నవీన్, దీపంపల్లి నాగరాజు, శ్రీకాంత్, బిట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు

ఫీజు నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

- ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్ కళాశాలల యజమాన్యం పై చర్యలు తీసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్

నవతెలంగాణ-సంగారెడ్డి

కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజు నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని.. ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్ కళాశాలల యజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశాన్ని కేవల్ కిషన్ భవన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్ మాట్లాడుతూ.. కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజు నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయకపోవడం వల్ల ఇష్టానుసారంగా కార్పొరేట్, ప్రయివేటు కళాశాల పాఠశాలల్లో లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నా.. కనీసం విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం సిగ్గుచేటన్నారు. నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ అవుతున్న విద్యార్థులకు లక్ష నుండి రెండు లక్షల రూపాయల వరకు ఫీజులు వసూలు చేస్తున్నా. ప్రభుత్వం నుంచి కనీసం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల ఫీజులపై పర్యవేక్షణ లేని పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా కనిపిస్తున్నదని మండిపడ్డారు. ఫీజుల నియంత్ర చట్టం తీసుకురావాలని, అకాడమీ పూర్తికాకముందే ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు ఇష్టానుసారంగా అడ్మిషన్లు చేస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నదన్నారు. ముందస్తు అడ్మిషన్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. మోసపూరిత మాటలు చెబుతూ పీఆర్వోలను పెట్టి శ్రీ చైతన్య, నారాయణ కార్పొరేట్ కళాశాల పాఠశాలలను నిషేధించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ప్రయివేటు స్కూళ్లలో కళాశాలలో ఒక ఫీజుల స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించి రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలపై సమీక్ష చేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటింగ్ చార్జీలు రూ.3000 పెంచాలన్నారు. విద్యారంగ సమస్యలు సమీక్ష చేయకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎర్రాల మహేష్, జిల్లా అధ్యక్షులు టి.రాజేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు సాక్షి, జిల్లా గర్ల్స్ కన్వీనర్ వాణి, తదితరులు పాల్గొన్నారు.



వివిధ శుభకార్యాలకు హాజరైన నరోత్తం



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో ఆదివారం జరిగిన వివిధ వివాహది శుభకార్యాలకు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ నరోత్తం హాజరై వధూవరులను ఆశీర్వదించి.. వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. జహీరాబాద్ పట్టణంలోని పీవీఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో, కోహీర్ మండలం బిలాల్‌పూర్ గ్రామ శివకుమార్ కుమార్తె వివాహానికి, పట్టణంలోని పస్తాపూర్ యస్.వి.ఫంక్షన్ హాల్ లో జరిగిన మొగుడంపల్లి మండలం ధనాసిరి గ్రామం యస్.జనార్దన్ రెడ్డి కుమార్తె వివాహానికి, పట్టణంలోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హల్ లో జరిగిన జహీరాబాద్ మండలం శేఖాపూర్ గ్రామం పి.జి.నర్సింలు కుమార్తె వివాహానికి, ఝరాసంఘం మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో జరిగిన కక్కరవాడ గ్రామం శ్రీకాంత్ రెడ్డి బాబాయ్ డి.సంగారెడ్డి కుమారుని వివాహానికి, కోహిర్ మండలం గోటిగార్ పల్లి,గోపినాయక్ తండా లో జరిగిన నేణవత్ తారాసింగ్ కుమార్తె వివాహానికి, పట్టణంలోని ఆదర్శనగర్ కాలనిలో న్యాల్ కల్ మండలం చీకుర్తి గ్రామం ఎంపీపీ మాజీ అధ్యక్షులు ఆడివిరెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమాలకు వై.నరోత్తం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, చేర్మెన్ విఠల్ నాయక్, క్రిష్టారెడ్డి,జి.జనార్ధన్, మధుసూదన్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, భరత్ రెడ్డి, సంగారెడ్డి, వేణుగోపాల్, విఠల్‌రెడ్డి, మల్ శెట్టి, రాం శెట్టి, గోపాల్‌రెడ్డి, చెంగల్ జైపాల్, యం.రాజు,హరి సింగ్, రజాక్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి మరియంపూర్‌లో జాతర



నవతెలంగాణ-న్యాల్‌కల్

నేటి నుంచి 24వ తేదీ వరకు వరకు మరియంపూర్ గ్రామంలో వీరభద్రేశ్వర జాతర నిర్వహిస్తున్నట్టు జాతర నిర్వాహకులు, వీరభద్రేశ్వర కమిటీ అధ్యక్షులు బసరాజ్ పటేల్ తెలిపారు. భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని జాతరకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. 22న గ్రామస్తుల ఆధ్వర్యంలో వీరభద్రేశ్వర పాదపూజ, 23న గ్రామ భక్తుల ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, పల్లకి ఉత్సవం అతి వైభవంగా నిర్వహిస్తారన్నారు. 24న గ్రామ వీధుల గుండా ఆలయం గర్భగుడి వరకు రథోత్సవం, ఊరేగింపు ఉంటుందన్నారు. కుస్తీ పోటీలు, భజన కీర్తనలు, కార్యక్రమాలు ఉన్నాయన్నారు.

జనావాసాల మధ్య యాసిడ్ తయారీ..

- ఘాటైన వాసనలతో స్థానికుల ఉక్కిరిబిక్కిరి
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్‌లో జనావాసాల మధ్య యాసిడ్ తయారు చేస్తున్నారు. దాంతో స్థానిక ప్రజల తరచూ అనారోగ్యానికి గురవుతున్నారు. ఘాటైన వాసనలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఒక రేకుల ఇంటిని అద్దెకు తీసుకుని ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు యాసిడ్ తయారు చేస్తున్నారు. కొంత మంది ప్రజా ప్రతినిధులు, ఇంటి యజమాని యాసి డ్ తయారు చేసేవారికి మద్దతుగా వ్యవహరిస్తూ.. తమను ఎవరూ ఏమీ చేయ లేరని బెదిరింపులకు పాల్పడుతున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పం దించి జనావాసాల నడుమ యాసిడ్ తయారు చేసే వారిపైన, ఇంటి యజమాని పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వైభవంగా బీరప్ప స్వామి బోనాల ఊరేగింపు



నవతెలంగాణ-ఝరాసంగం

మండలంలోని గుంతమర్పల్లి గ్రామంలో శ్రీ బీరప్ప స్వామి జాతర మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాలు శుక్రవారం ఇక్కడ ఘనంగా ప్రారంభమవ్వగా.. ఈనెల 24 వరకు వైభవంగా జరగనున్నాయి. అందుకు జాతర నిర్వాహకులు పూర్తి ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఉదయమే ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే సాయంత్రం బోనాల ఊరేగింపును అంగరంగ వైభవంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్ళు, పోతరాజుల విన్యాసాలు తదితరులతో బోనాల కార్యక్రమం కనుల పండుగగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు వెంకటేశం, కేతకీ మాజీ చైర్మెన్ నరసింహ గౌడ్, నాయకులు మాణిక్ ప్రభు, కిషన్, కురుమ యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ

2

సంగారెడ్డి

సోమవారం | 22 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

బీజేపీలో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్‌లు



నవతెలంగాణ-జోగిపేట

అందోల్, జోగిపేట మున్సిపల్‌లో బీఆర్ఎస్‌కు చెందిన 9వ వార్డు కౌన్సిలర్ గాజుల ధనలక్ష్మి అనిల్ కుమార్,15వ వార్డు కౌన్సిలర్ పులుగు లక్ష్మి బాయ్, మాజీ ఎంపీటీసీ ఎల్లయ్య, మాజీ కౌన్సిలర్ పులుగు గోపాల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పులుగు నరసింహారావులు జోగిపేటలో బీజేపీ ఎంపీ అభ్యర్థి బి.బి పాటిల్ సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి పాటిల్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బీజేపీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. దేశ అభివృద్ధి మోడీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆర్. ప్రభాకర్ గౌడ్, మహేష్వర్ సుమన్, జగదీశ్వర్, గాజుల నవీన్, గంగా జోగినాథ్, ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం 9వ వార్డులో ఎంపీ బీబీ పాటిల్ కోడలు వచన పాటిల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఎన్నికల నియమావళిని ప్రతీ ఒక్కరు పాటించాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళిని ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఫ్లయింగ్ స్క్వాడ్- 2 అధికారి హరి శంకర్ గౌడ్ అన్నారు. పారిశ్రామికవాడలో ఆదివారం ఫ్లైయింగ్ స్కాడ్ బృందాలు వాహనాలను ముమ్మర తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా హరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. ఎన్నికల కోడు నిబంధనల మేరకు ప్రతి ఒక్కరూ వాహనాల్లో రూ.50 వేలు మించి తీసుకువెళ్తే.. సరియైన పత్రాలను చూపించాలన్నారు. లేనియెడల డబ్బులు సీజ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ అసిస్టెంట్ అధికారి సుభాష్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



క్రమశిక్షణతో వ్యాపారాలు నిర్వహిస్తే అధిక లాభాలు

నవతెలంగాణ-జహీరాబాద్

క్రమశిక్షణతో వ్యాపారాలు నిర్వహిస్తే అధిక లాభాలు సాధ్యమని టీఎస్ ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్ అన్నారు. పట్టణంలోని జెకె ఆటో పార్ట్స్ రెండో శాఖను మాజీ మున్సిపల్ చైర్మెన్ సుభాష్ గుప్తాతో కలిసి శనివారం రాత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నచిన్న వ్యాపారాలు నిర్వహించుకుంటూ బ్రాంచ్‌ల వారీగా అభివృద్ధి చెందడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. నాడు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్రథమ శాఖను తమ తండ్రి మహమ్మద్ ఫరీదోద్దీన్ ప్రారంభించారని.. నేడు రెండో శాఖను తాను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. జెకె ఆటో పార్ట్స్ యజమాని సయ్యద్ జాఫర్ తమ కుటుంబ సభ్యులతో కలసి మెరుగైన లాభాలు నిర్వహిస్తూ మరిన్ని బ్రాంచ్లను తీవాలని ఆకాంక్షించారు. బ్రాంచ్ల ఏర్పాటుతో నిరుద్యోగ యువతకు ఉపాధితో పాటు ఎంతోమంది మెకానికులు కూడా లబ్ది పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు జహంగీర్, మూతిరామ్, రాములు నేత, రంగా అరుణ్ కుమార్, నారాయణ రెడ్డి, మహమ్మద్ యూనుస్, బిజీ సందీప్, మహ మ్మద్ మజార్, జెకె ఆటో పార్ట్స్ యజమాని కుటుంబ సభ్యులు మహమ్మద్ మహబూబ్, మహమ్మద్ యూసుఫ్, సయ్యద్ మగ్దూం అలీ, షేక్ జయినుద్దీన్, మహమ్మద్ షబ్బీర్ అలీ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు కోతలు!



- ఏండ్ల తరబడి నుంచి అందని టెంట్లు, మెడికల్ కిట్లు
- పనిముట్లకు, వసతుల కల్పనకు మంగళం
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-ఝరాసంగం

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కూలీలకు పని ప్రదేశాల్లో కనీస వసతులు లేకపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో కూలీలు అస్వస్థతకు గురవుతున్నారు. వేసవిలో మార్చి నుంచి జూన్ వరకు కూ లీలకు వడదెబ్బ తగలకుం డా నీడకోసం టెంట్లు వేసి రక్షణ కల్పించాల్సి ఉంటుంది. కానీ

పూర్తి వివరాలు (గత నెల మార్చి నాటికి)..

- మొత్తం ఆవాస ప్రాంతాలు : 36
- జాబ్ కార్డు కలిగిన కుటుంబాలు : 8578
- మొత్తం కూలీల సంఖ్య : 16739
- ఆక్టివ్ జాబ్ కార్డులు : 6617
- ఆక్టివ్ జాబ్ కార్డు కూలీలు : 12335
- గడిచిన మూడు నెలల్లో చెల్లించిన వేతనాలు : రూ.180 లక్షలు
- గడిచిన మూడు నెలల్లో కల్పించిన పని దినాలు : 49,075
- ప్రస్తుతం 33 గ్రామాల్లో 4226 మంది పని చేస్తున్నట్లు సంబంధిత శాఖ గణాంకాల ద్వారా తెలుస్తున్నది.

క్షేత్రస్థాయిలో దాని అమలు జరగకపోవడంతో.. అలసటగా ఉంటే పొదలు, చెట్ల చాటున సేద తీర్చుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. అంతేకాకుండా నీటిని సరఫరా చేయడానికి ఒక మేట్‌ను నియమిస్తే కూలీలకు సౌకర్యంగా ఉంటుంది.

మండల వ్యాప్తంగా ఉపాధి కూలీలకు వసతులు లేకపోవడంతో ఉక్కపోతతో అలమటిస్తు ఎండలోనే సేద తీరుతున్నారు. రాబోయే నెలలో 55 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు నమోదు కానున్నట్టు సమాచారం. కూలీలకు భోజనం చేయడానికి, అలసటగా ఉన్నప్పుడు సేద తీరడానికి ప్రభుత్వం గతంలో గుడారాలు, మెడికల్ కిట్లు పంపిణీ చేసేది. వాటిని ఆశా కార్యకర్తలు ప్రతీరోజు పని ప్రదేశానికి తీసుకువెళ్లి వసతి కల్పించేవారు. ఆరు నుంచి ఏడేండ్లుగా గుడారాలు, మెడికల్ కిట్లు ఇవ్వడం మరిచారు. కిట్టులో అయోడిన్ బాటిల్, బ్యాండేజి, దూది, ఓఆర్ఎస్ ప్యాకెట్లు కొన్ని రకాల మాత్రలు ఉండేవి. కూలీలకు వీటిని కూడా ఏళ్ల తరబడి నుంచి సమకూర్చడం లేదు. పనికి ఉపయోగించే పరికరాలు కూడా ఇవ్వడం లేదు. ప్రభుత్వం స్పందించి మెడికల్ కిట్లు, గుడారాలు ఏర్పాటు చేయాలని కూలీలు కోరుతున్నారు.

మండలంలో జాబ్‌కార్డులు 8578..

ఝరాసంగం మండలంలోని 33 గ్రామాల్లో గడిచిన మార్చ్ నెల నాటికి మొత్తం 8578 జాబ్ కార్డులు ఉండగా, 16,739 వేల కూలీలు ఉన్నారు. ప్రస్తుతం ఈ నెలాఖరు వరకు కూలీల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉందని సంబంధిత అధికారులు చెబుతున్నారు. వేసవిలో చేసేందుకు పనులు లేకపోవడంతో రైతులు, ఇతర వర్గాల వారందరూ ప్రస్తుతం ఉపాధి పనులపై మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో అన్ని సదుపాయాలు కల్పించాలని కూలీలు కోరుతున్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

ఉపాధి కలుగుతుందని పనికి వస్తున్నాం. మండుటెండలో పనులు చేయాలంటేనే ఇబ్బందిగా వుంది. కాసేపు విశ్రాంతి తీసుకునేందుకు నీడ లేదు, భోజనాల సమయంలోను ఇబ్బందులు తప్పడం లేదు. ఉపాధి పని ముట్లు అందడం లేదు. నిన్న, ఈ రోజు ఎండ కొంత తగ్గింది. కానీ విపరీతమైన ఉక్కపోత పోస్తోంది. కనీసం మంచి నీరు కూడా అందుబా టులో ఉండడం లేదు. అధికారులు స్పందించి ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లో సదుపాయాలు కల్పించాలి.

-నర్సింలు, ఉపాధి కూలి



శివపార్వతుల కళ్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి దామోదర

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలోని జోగినాథ స్వామి రథోత్సవ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జరిగిన శివ పార్వతుల కళ్యాణోత్సవానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వహకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కళ్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రతీయేడు లాగే ఈ సంవత్సరం కూడా కళ్యాణోత్సవాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జోగినాథ కమిటీ చైర్మన్ డాకూరి శివశంకర్, మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, కమిటీ సభ్యులు ఎస్. సురేందర్ గౌడ్, పట్లూరి శివ శేఖర్, రంగా సురేష్, కె. నాగరాజు, దుర్గేష్, చందర్, అల్లే శ్రీకాంత్, డాకూరి వెంకటేశం, పట్లోళ్ల ప్రవీణ్, డిబి నాగభూషణం, చాపల వెంకటేశం, గోపాల్, సందీప్ గౌడ్, డాకూరి శేఖర్ ,ప్రదీప్, యాదగిరి శీను , దిలీప్ గౌడ్, రాములు, రవి, శ్రీను, ఆలయ పూజారులు భద్రప్ప, సుజిత్, జోగిపేట ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా..

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ఒక్కసారి అవకాశమిచ్చి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్యాక్ పార్టీ అభ్యర్థి, ఖేడ్ రైతు బిడ్డ, ఎన్నారై గుర్రం మచ్చేందర్ అన్నారు.ఖేడ్ ఏఐఎఫ్‌బీపీ కార్యాల యాన్ని ఆదివారం ప్రారంభించి ఆయన మాట్లాడారు. కోట్లు పెట్టి గెలిసినోళ్లు ప్రజల సమస్యలను పార్లమెంట్లో వినిపిస్తారా.. ఈ ప్రాంతాలను అభివృద్ధి చేస్తారా, పరిశ్రమలు తెస్తారా, నిరుపేదలకు విద్య, వైద్యం అందిస్తారా అంటూ ప్రశ్నలను సంధించారు. తనకు అవకాశం ఇచ్చి.. తమ బిడ్డగా ఆశీర్వదించి గెలిపిస్తే.. ఇక్కడి సమస్యలను పార్లమెంట్‌లో వినిపించి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఇక్కడి ప్రాంతాల్లో వాణిజ్య పంటలు కూడా పండుతాయని.. కాబట్టి వాటికి సంబంధించిన అనుబంధ పరిశ్రమలను నెలకొల్పి పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి, శ్రీను, అభి పవర్, రవి ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సంగారెడ్డి, కొండాపూర్

బీఆర్ఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జన్మదిన వేడుకలను సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనతో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మావతి పాండురంగం, ఎంపీటీసీ గోవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విటల్, ఇంద్రా రెడ్డి, నర్సింలు, అరవింద్ రెడ్డి, బాలాగౌడ్, ప్రకాష్, రామా గౌడ్, నర్సారుద్దీన్, జైరామ్, నరసింహారెడ్డి, రవీందర్, కువ వార్, ప్రవీణ్‌గౌడ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.





వెంకట్రామిరెడ్డి గెలుపు.. మెదక్ అభివృద్ధికి మలుపు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

జిల్లా కలెక్టర్‌గా, సమాజ సేవకుడిగా, ఉన్నత విద్యావంతుడిగా, సమాజం అభివృద్ధికి నిరంతరం పాటుపడే వ్యక్తిత్వం కలిగిన బీఆర్ఎస్ మెదక్ లోక్‌సభ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు.. మెదక్ పార్లమెంట్ అభివృద్ధికి మలుపు అని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ చైర్మెన్ కోలన్ రోజా బాల్‌రెడ్డి, మున్సిపల్ ప్రజాప్రతినిధులను స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి వెంకట్రామిరెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని సాయిబాబా దేవాలయం, శివాలయం, అమ్మవారి దేవాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. పరిపాలన దక్షత కలిగిన అభ్యర్థిని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మెదక్ బరిలో నిలిపారని, పార్లమెంట్లో తెలంగాణ వాదం బలంగా వినిపించేందుకు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు వాటి అమలులో ఘోరంగా విఫలం చెందడంతో పాటు, అమలుపై ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీలపై అసహనం వెళ్ళగక్కడం వారి చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. రాబోయే 22 రోజుల పాటు ప్రతీ కార్యకర్త ప్రజల వద్దకు వెళ్లి, బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని విన్నవించడంతోపాటు, కాంగ్రెస్, బీజేపీ పార్టీల మోసపూరిత హామీలను వివరించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా పరిధిలో వివిధ హెూదాల్లో పనిచేసిన తనకు మెదక్ పార్లమెంట్ పరిధిలోని ప్రతీ గ్రామం పై పూర్తి అవగాహన ఉందని, ప్రభుత్వ నిధులతో పాటు సొంత నిధులతో వివిధ కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బాల్‌రెడ్డి, పార్టీ మున్సిపల్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే

అమీన్‌పూర్ : అవినీతికి చిరునామాగా పేరొందిన కాంగ్రెస్ పార్టీని.. మతోన్మాదం పేరుతో ప్రజల మధ్య విభజన రాజకీయాలు చేస్తున్న బీజేపీ పార్టీలను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని.. ప్రత్యేక తెలంగాణ సాధించి దశాబ్ది కాలంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు సంపూర్ణ మద్దతు పలుకుతున్నారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అమీన్పూర్ మండల పరిధిలోని పటేల్ గూడ గ్రామంలోని ఎంపీపీ దేవానందం గృహంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో బిఆర్ఎస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో.. బీఆర్ఎస్ విజయం అత్యంత ఆవశ్యమని, వెంకట్రామిరెడ్డి విజయానికి ప్రతీ ఒక్కరు నిబద్ధతతో పనిచేసి భారీ మెజార్టీ అందించాలని సూచించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు మించి ఓట్లు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవానందం, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, తాజా మాజీ సర్పంచులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పీబీఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పూజ కార్యక్రమాలు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీలో అతిపెద్ద పీబీఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పూజా కార్యక్రమాలు ఆదివారం ఘనంగా జరిగాయి. బొల్లారం బీజేపీ సీనియర్ నాయకుడు, కౌన్సిలర్ పి.శ్రీకాంత్ రెడ్డి సోదరుడు ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పి.కృష్ణ కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అత్యాధునిక వసతులతో త్వరలో ప్రారంభం అవుతుందని హాస్పిటల్ యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కొలను రోజా బాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొలను రవిందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత, కౌన్సిలర్ చంద్రారెడ్డి, హన్మంతురెడ్డి, అన్ని పార్టీల నేతలు, కౌన్సిలర్లు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పేదింటి బిడ్డ నీలం మధును గెలిపించండి

- తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం
- కోదండరాంను మర్యాదపూర్వంగా కలిసిన నీలం మధు

నవతెలంగాణ-పటాన్‌చెరు

మెదక్ పార్లమెంట్ ఎన్నికల బరిలో నిలిచిన బీసీ బిడ్డ నీలం మధు ముదిరాజ్‌ను గెలిపించి పార్లమెంటుకు పంపించాల్సిన అవసరం ఉందని తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఆదివారం హైదరాబాద్‌లో కోదండరాంను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మెదక్ పార్లమెంట్ పరిధి నియోజకవర్గ రాజకీయాలపై చర్చించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలు గెలిచేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. తమ శక్తి మొత్తాన్ని ఉపయోగించి అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తావన్నారు. మెదక్ జిల్లాలోని ప్రజా సంఘాలన్నిటిని ఏకం చేస్తామన్నారు. బీఆర్ఎస్, బిజెపిలు ఒకే భావజాలంతో పని చేస్తున్నాయని, ఈ ఎన్నికలలో ఆయా పార్టీలను ఓడించేందుకు అందరూ ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. మెతుకు సీమ నుంచి బరిలో నిలిచిన బీసీ బిడ్డ నీలం మధును గెలిపించు కుంటామని ప్రొఫెసర్ కోదండరాం ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గ నేత హనుమంత రెడ్డి, టీజేఎస్ నేతలు నిజ్జన రమేష్, అంబటి శ్రీనివాస్, ధర్మార్జున్, బి.రమేష్, సర్దార్, వినోద్, ఆశప్ప, తుడుం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-కల్హేర్

జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని.. అందుకు ప్రతీ కార్యకర్త ఓ సైనికుడి లాగా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన నిజాంపేట, మండలంలోని నాగ్దార్, బాచేపల్లి గ్రామాల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో ఆదివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సైనికుల్లాగా కష్టపడి పనిచేసి అనిల్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండబడుతూ ప్రజల్లోకి తీసుకుపోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాయి రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జగదీశ్వర చారీ, మాజీ ఉప సర్పంచ్ రామచందర్ రావు, నాయకులు కిష్టారెడ్డి, ఎంపీటీసీ గోపి, మాజీ ఉప సర్పంచ్ అడిగప్ప, నాయకులు సాయిలు, రాజు, మల్లయ్య, బాలెడ్డి, నరేందర్, మూణ్య, గోవిడ్,అజయ్, అంజయ్య, నాగ గౌడ్,విఠల్ గౌడ్, మొహినోదీన్, సాయిలు, ధన్‌సింగ్, రాములు తదితరులు పాల్గొన్నారు.





విద్యార్థి దశ నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-అమీన్‌పూర్

విద్యార్థి దశ నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోనెలా తల్లితండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండు రంగారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని పీఎస్ఆర్ కాలనీలో ఆదివారం ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్‌ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు క్రికెట్ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు తలారి రాములు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలివ్వాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని సీఐటీయూ నారాయణఖేడ్ డివిజన్ నాయకులు సతీష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా గత 6 నెలల నుంచి గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తున్నదన్నారు. ఆరు నెలల నుంచి వేతనాలు లేకపోవడంతో పంచాయతీ కార్మికులు ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ వర్క్ విధానం రద్దు చేయాలని, ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాద బీమా, ఇన్సూరెన్స్ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. పంచాయతీ కార్మికులను జనాభా ప్రాతిపదికన కాకుండా అవసర ప్రాతిపదికన నియమించాలని కోరారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీ ప్రకారం గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయా లని, కనీస వేతనం అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వ హిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గంగారాం, సంగ్రామ్, యేశప్ప, శంకర్, శంకర్, షిద్దిరాం,రాజు తదితరులు పాల్గొన్నారు.



మాటల్లో సామాజిక న్యాయం.. చేతల్లో సంపన్నులకు సాయం

నవతెలంగాణ-సంగారెడ్డి

పూలే, అంబేద్కర్, విగ్రహాలకు పూలదండలు వేసి సామాజిక న్యాయం గురించి గొప్పగా చెబుతున్న పాలకులు.. సంపన్నులకు ఊడిగం చేస్తున్నారని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులురమేష్ గౌడ్ విమర్శించారు. సంగారెడ్డిలోని ప్రజా సంఘాల కార్యాలయంలో పి.అశోక్ అధ్యక్షతన ఆదివారం జరిగిన సామాజిక సంఘాల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ లేకుంటే తాను ప్రధాని అయ్యే వాడిని కాదని నరేంద్ర మోడీ అంబేద్కర్‌ను కీర్తిస్తూనే.. మరోవైపున ఆయన రాసిన రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నాడని విమర్శించారు. సంక్షేమ రంగంలో విద్యా వైద్యం ఉండాలని.. అవి ప్రయివేటు రంగంలో ఉండకూడదని అంబేద్కర్ చెప్పిన మాటలను పాలకులు తుంగలో తొక్కుతున్నారన్నారు. ఫలితంగా పేదవాళ్ల కష్టార్జితంలో నూటికి 70 రూపాయలు విద్యా, వైద్యంపై ఖర్చు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం ద్వారా రిజర్వేషన్లు రద్దు చేయాలని తద్వార సామాజిక న్యాయానికి సమాధి చేయాలని బీజేపీ సర్కార్ యోచిస్తుందన్నారు. ఈ పదేండ్ల కాలంలో చేతి వృత్తిదారులకు చేసిందేమీ లేదన్నారు. బీసీ కుల గణన చేపట్టాలని అనేక ఆందోళనలు చేసినప్పటికీ.. బీసీనని చెప్పుకుంటున్న మోడీ పెడచెవిన పెడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ మాసంలో జరిగే పూలే అంబేద్కర్ జనజాతర కార్యక్రమంలో భాగంగా ఈనెల 23న సంగారెడ్డిలోని అంబేద్కర్ భవన్ జరిగే జిల్లా సదస్సులో పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా పి.అశోక్, ఆవాజ్ జిల్లా నాయకులు ఖయ్యూం, పీఎస్ఎం జిల్లా కార్యదర్శి నాగభూషణం, కెయుపిఏ జిల్లా సహాయ కార్యదర్శిలు మల్లేశం, దాసు, దత్తు, నాయకులు మహేష్, అనిల్, ఆనంద్, శివ తదితరులు పాల్గొన్నారు.





సబ్‌స్టేషన్ ఎదుట మెటల్‌కుంట గ్రామస్తుల నిరసన

నవతెలంగాణ-న్యాల్‌కల్

వేసవికాలం రాగానే విద్యుత్ సరఫారలో తీవ్ర ఇబ్బందులు వస్తున్నాయని మెటల్‌కుంట గ్రామస్తులు ఆదివారం సబ్‌స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. విద్యుత్ సరిగా ఉండకపోవడంతో నానా అవస్థలు పడుతున్నామని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దాంతో ఏఈ అర్జున్ స్పందిస్తూ.. సమస్య లేకుండా చూస్తామని వారికి హామీ ఇచ్చారు.

అన్నదానం చేయడం ఎంతో సంతృప్తి

- కాంగ్రెస్ నాయకుడు, గౌడసంఘం మండల అధ్యక్షుడు నాయిని సునీత వెంకట్ గౌడ్

నవతెలంగాణ- కొల్చారం



అంకితభావంతో అన్నదానం చేయడం తమకు ఎంతో సంతృప్తినిస్తుందని కాంగ్రెస్ నాయకుడు, గౌడ సంఘం మండల అధ్యక్షుడు నాయిని సునీత వెంకట్ గౌడ్ అన్నారు. ఇటీవల మండలంలోని పోతంశెట్టిపల్లి లో నూతనంగా నిర్మించిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ ప్రతిష్టాపన, కళ్యాణోత్సవం, బోనాలు మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో తమవంతు సహకారం గా ఆదివారం అన్నదాన కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని తద్వారా ఒకరికి మేలు చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు గడ్డమీది నర్సింలు, గ్రామ అధ్యక్షుడు పుల్లబోయిన పోచయ్య, మాజీ సర్పంచ్ గడ్డమీది నాగరాణి, గాండ్ల యాదగిరి, బ్రహ్మం, మహేష్, నాగయ్య, యాదగిరి, నాని, రాములు, దుర్గేష్, యాద గౌడ్, రాజేష్, ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

23న జరిగే బైక్ ర్యాలీ శోభ యాత్రను విజయవంతం చేయాలి

నవతెలంగాణ - సిద్దిపేట



హనుమాన్ జయంతి సందర్భంగా బజరంగ్దళ్ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో జరగబోయే వీర హనుమాన్ విజయ యాత్రను విజయ వంతం చేయాలని విహెచ్ పీ నేత గ్యాదరి రాజారాం కోరారు. ఆదివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 23న సాయంత్రం 4 గంటలకు బైక్ ర్యాలీ రంగదాంపల్లి హనుమాన్ దేవాలయం నుండి ప్రారంభమై సిద్దిపేట పురవీధుల గుండా రూరల్ పోలీస్ స్టేషన్ దాసాంజనేయ దేవాలయం వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ బైక్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భజరంగ్దళ్ జిల్లా సహ సంయోజక్ బైరి మురళి, ధర్మ ప్రసాద్ ప్రముఖ్, పొదిల శ్రీనివాస్, సిద్దిపేట నగర కార్యదర్శి బోనాల శ్రీనివాస్, మఠ మందిర్ ప్రముఖ్ బచ్చు నాగేందర్ , భజరంగ్ దళ్ సిద్దిపేట జిల్లా గోరక్ష ప్రముఖ్ కొరిమి అనిల్ పాల్గొన్నారు.

అబద్ధాలు ఆడటంలో రేవంత్ రెడ్డికి ఆస్కార్ ఇవ్వొచ్చు..

- రేవంత్, బట్టి అబద్ధాలో పోటీ పడుతుండ్రు
- కేసీఆర్ చేసిన అభివృద్ధి కనిపిస్తలేదా ?
- కాంగ్రెస్ మంత్రులకు అహంకారం నెత్తికెక్కింది
- నా ఎత్తుతో ఏం అవసరం.. రైతుల తిప్పలు ఆలోచించు
- ఒక్క మంత్రి వద్ద కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన పరిస్థితి లేదు
- మెదక్ పార్లమెంట్ లో బీఆర్ఎస్ జెండా ఎగురడం ఖాయం
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

నవతెలంగాణ-మెదక్



అబద్ధాలు ఆడటంలో రేవంత్ రెడ్డికి ఆస్కార్ అవార్డు వస్తదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. ఆదివారం మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. సీఎం హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రజలకు పనికొచ్చే మాటలు ఒక్కటీ మాట్లాడటం లేదని, కేసీఆర్ ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నాడన్నారు. సీఎం కుర్చీలో కూర్చొని రేవంత్ రెడ్డి మాట్లాడే భాష సరికాదన్నారు. రేవంత్ కు తన ఎత్తుతో ఏం అవసరమని.. రైతులు పడుతున్న తిప్పలు కోసం ఆలోచించాలన్నారు. 21 రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లారీ ఒక్కటైనా పోయిందా అని ప్రశ్నించారు. కుప్పల కాడ రైతులు బిక్కుబిక్కుమని పడుకున్నా ధాన్యం కొన్న దిక్కు లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి నువ్వు టచ్ చేయాల్సింది ఆరు గ్యారెంటీలను, దుఃఖంలో ఉన్న రైతులను అని సూచించారు.

ప్రజాపాలన, ప్రజా ప్రభుత్వం ఎక్కడుందని, రైతులు, ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకుంటే పరామర్శించేందుకు మంత్రులకు ఒక్కరోజు తీరిక దొరకడం లేదన్నారు.నిరుద్యోగ భృతి పై బట్టి విక్రమార్క అసెంబ్లీలో ఎగవేత ప్రెస్ మీట్ లో దాటవేత అనే రకంగా మాట్లాడారని తెలిపారు. రైతు రుణమాఫీ మెల్లగా చేస్తామని దాట వేశారన్నారు. బాండ్ పేపర్ కు ఉన్న పరువు తీసిన ఘనత రేవంత్ రెడ్డిది అని తెలిపారు. బాండ్ పేపర్లను పంచి ఆ నమ్మకాన్ని వొమ్ము చేశారన్నారు. ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో ఎందుకు అమలు చేయలేదని చెప్పాలన్నారు. రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క అబద్ధాలు ఆడటంలో పోటీ పడుతున్నారని విమర్శించారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి రేవంత్ రెడ్డికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మెదక్ లో కాంగ్రెస్ సభ నిర్వహించిన రాందాస్ చౌరస్తా కేసీఆర్ చేసిన పనికి నిదర్శనం అని గుర్తు చేశారు. పాలన సౌలభ్యం కోసం కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి కలెక్టరేట్, ఎస్పీ భవనాలను నిర్మించిన ఘనత కేసీఆర్ ది అని తెలిపారు. ఆనాడు ఇందిరాగాంధీ మెదక్ ను జిల్లా చేస్తా అని ఇచ్చిన మాట తప్పితే కేసీఆర్ జిల్లా ఏర్పాటు చేసి చూపించారని తెలిపారు. ప్రస్తుతం మెదక్ జిల్లా అయింది కాబట్టే నామినేషన్ వేసేందుకు మెదక్ వచ్చారన్నారు. సీఎం రేవంత్ ను మెదక్ రప్పించిన ఘనత కేసీఆర్ ది అని తెలిపారు. మెదక్ ప్రజల కష్టాలను తీర్చింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. మెదక్ కలెక్టరేట్ నుంచి రాందాస్ చౌరస్తా వరకు ఫోర్ లైన్ రోడ్డు, బట్టర్ ఫ్లై లైట్లు, ఎస్పీ భవనం, కలెక్టరేట్ భవనం, మంబోజిపల్లి బ్రిడ్జి కనిపించలేదా అని, మెడికల్ కాలేజ్ ఇచ్చింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు.

ఏడుపాయల అమ్మవారికి కేసీఆర్ రూ. 100 కోట్లు కేటాయిస్తే దాని జీవో రద్దు చేసి డబ్బులు వెనక్కి తీసుకొని జిల్లాకి అన్యాయం చేసింది రేవంత్ రెడ్డి కదా అని ప్రశ్నించారు. మెదక్ రైల్వే లైన్ కు 100 కోట్లు ఇచ్చి భూసేకరణ చేసిన ఘనత కేసీఆర్ కు దక్కిందన్నారు. ఇక్రిశాట్ తెచ్చింది ఇందిరా గాంధీ కాదని, అప్పటి ప్రధాని చరణ్ సింగ్ అని తెలిపారు. బీహెచ్ఈఎల్ ఇందిరాగాంధీ తెచ్చిందా అనే విషయాన్ని రుజువు చేయాలన్నారు. మెదక్ పార్లమెంట్ లో అద్భుతమైన కాలుష్య రహిత డివైజ్ పార్క్ తెచ్చింది కేసీఆర్ అని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి అడిగితే అక్రమ కేసులు పెడుతున్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన కాంగ్రెస్ హామీలు ఏమయ్యాయని ప్రజలు, ప్రతిపక్షంగా అడుగుతున్నామన్నారు. డిసెంబర్ 9 వరకు రైతు రుణ మాఫీ చేస్తా అని మోసం చేసినందుకు సీఎం ప్రజలకు, రైతులకు క్షమాపణ చెప్పాలన్నారు. మాటమీద నిలబడని నైజం రేవంత్ రెడ్డి ది అని తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ఇక్కడి స్థిర నివాసి అని, కొడంగల్ నుంచి మల్కాజ్ గిరికి వచ్చి రేవంత్ పోటీ చేయలేదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ని ఎన్నికల్లో ఓడగొడుతెనే హామీలు అమలు అవుతాయన్నారు. కాంగ్రెస్ మంత్రులకు అహంకారం నెత్తికెక్కి విర్రవీగుతన్నారనీ, దాన్ని దించాలంటే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామి రెడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

మెదక్ లో మళ్లీ గెలిచేది బీఆర్ఎస్ ప్రభుత్వం అని, మెదక్ పార్లమెంట్ లో బీఆర్ఎస్ గత 20 ఏళ్లుగా గెలుస్తుందని తెలిపారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, విజ్ఞులైన ఓటర్లు బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో గ్రంధాలయ సంస్థ జిల్లా ఛైర్మెన్ చంద్ర గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి, శేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

చామలకిరణ్ కుమార్ రెడ్డినీ భారీమెజార్టీతో గెలిపిస్తాం

- కాంగ్రెస్ మండల అధ్యక్షులుమహాదేవుని శ్రీనివాస్

నవతెలంగాణ-కొమురవెల్లి



కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నీ భారి మెజార్టీ తో గెలిపించుకుంటామని ఆ పార్టీ మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ అన్నారు. ఆదివారం అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి మండలం లోనీ గ్రామాల నుండి కార్యకర్తలు నాయకులు భువనగిరికి భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం జనగామ డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు అహర్నిశలు కష్టపడి పనిచేయాలన్నారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, ఇప్పటికే గెలుపు ఖాయమైందని మెజార్టీ కొరకే కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సనాధి భాస్కర్, కొయ్యడ శ్రీనివాస్,చెరుకు రమణారెడ్డి, సార్ల లింగం, మల్లంబాలయ్య, జనగాం శ్రీకాంత్, కాయిత శ్రీనాథ్ రెడ్డి, దొడ్ల విష్ణు, ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కార్యకర్తలు పార్టీ అభిమానులు తదితరులు వున్నారు.

పవర్ పోగానే ప్రజలు గుర్తొచ్చారా...?

- కేసీఆర్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా కాంగ్రెస్ దే విజయం- మచ్చ శ్రీనివాస్

నవతెలంగాణ -దుబ్బాక



తొమ్మిదిన్నరేళ్లుగా ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ కు ఇన్నేళ్లలో గుర్తురాని ప్రజలు పవర్ పోగానే గుర్తొచ్చారా..? అని

కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్ ధ్వజమెత్తారు.త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మాజీ సీఎం కేసీఆర్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా అంతిమ విజయం కాంగ్రెస్ పార్టీదేనని నొక్కి చెప్పారు.ఆదివారం దుబ్బాకలో ఆయన మాట్లాడారు.అధికారంలో ఉన్నన్నాళ్ళు ప్రజలను పట్టించుకోని కేసీఆర్ ఇపుడు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సవతి ప్రేమ చూపిస్తున్నాడని విమర్శించారు.బస్సు యాత్రల పేరిట కేసీఆర్ కొత్త నాటకానికి తెర తీశారని,పాకుకుంటూ పాదయాత్రలు చేసినా కేసీఆర్ ను తెలంగాణ ప్రజలు నమ్మబోరని స్పష్టం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ఇచ్చిన హామీలు అమలు చేశారని గుర్తు చేశారు.పార్లమెంట్ ఎన్నికల అనంతరం రైతు రుణమాఫీ,పంటలకు బోనస్ వంటి మరిన్ని హామీలను అమలు చేయడం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని మెదక్ పార్లమెంట్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కి ఘన సన్మానం

నవతెలంగాణ-దౌల్తాబాద్



ఇటీవల మండల బి ఆర్ఎస్ అధ్యక్షుడిగా ఎంపికైన సయ్యద్ రహిముద్దీన్ ను ఆదివారం మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలో రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి శాలువతో సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీలాంటి నాయకుల సేవలు పార్టీ కి ఈ సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు గ్రామస్థాయి కార్యకర్తలను కలుపుకొని పోయి అందరి మన్ననలను పొందాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

హెచ్ సి ఏ కు క్రికెట్ క్రీడాకారుల తరుపున ధన్యవాదాలు

- సిద్ధిపేట జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కలకుంట్ల మల్లికార్జున్

నవతెలంగాణ-సిద్ధిపేట



సిద్ధిపేట కేంద్రంలో క్రికెట్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసినందుకు హెచ్ సి ఏ కు క్రికెట్ క్రీడాకారుల తరుపునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సిద్ధిపేట జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి మల్లికార్జున్ అన్నారు. ఆదివారం హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్ , ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సహకారంతో సిద్ధిపేట జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయ శంకర్ క్రికెట్ స్టేడియం లో సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపు

ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

హెచ్ సీ ఏ సమ్మర్ క్యాంపులు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 30 రోజుల పాటు అండర్ 14, 16, 19, 23, ఓపెన్ కేటగిరిలో దాదాపు ఆన్ లైన్ లో 128, ఆఫ్లైన్ ద్వారా 58 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. హెచ్ సీ ఏ అధ్యక్షులు జగన్మోహన్ రావుకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు రాజు, విజయ్ ,కోచ్ లు మధు, బాబు ఫీజ్ యో మహేష్, కిషోర్, అమిర్, జానీ, మజీద్, అబ్దుల్, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాటి చెట్టు పై నుండి పడి గీతా కార్మికునికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-చేర్యాల



తాటి చెట్టుపై నుండి కింద పడి వ్యక్తి కి తీవ్ర గాయాలు అయిన సంఘటన మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గొట్టిపర్తి నర్సయ్య గౌడ్ రోజువారి దినచర్యలో భాగంగా ఆదివారం ఉదయం తాటిచెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు కాలు జారీ కింద పడడంతో నడుముకు తీవ్ర గాయాలు కావడంతో విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు.నిరుపేద కుటుంబానికి చెందిన అతన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు,గ్రామస్తులు కోరారు.

నార్సింగి గ్రామంలో ఘనంగా వేణుగోపాలస్వామి రథోత్సవం

నవతెలంగాణ - నార్సింగి



మండల కేంద్రంలో శ్రీ వేణు గోపాల స్వామి ఆలయ రథోత్సవం అశేష భక్తుల నడుమ వేడుకగా, ఘనంగా నిర్వహించారు. శ్రీరామ నవమి సీతా రాముల కల్యాణంతో ప్రారంభమైన ఉత్సవాలు శని వారం వేణుగోపాల స్వామి రథోత్సవంతో ముగిశాయి. రథాన్ని అందంగా అలంకరించి నార్సింగి గ్రామ పురవీధుల్లో ఊరేగింపు చేపట్టారు.


బాధిత కుటుంబానికి చెలిమి పౌండేషన్ చేయూత

నవతెలంగాణ-మర్కూక్



మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన పట్నం సాయి కుమార్ 6 నెలల క్రితం అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకొని మృతిచెందాడు.ఈ విషయం తెలుసుకున్న చెలిమి ఫౌండేషన్ సభ్యులు ఆదివారం మృతుడి భార్య కవిత, అమ్మ ముత్యాలు ,పిల్లలు రోహిత్, తరుణ్ లకు నిత్యావసర సరుకులను, రూ.15 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు గుర్రం తులసీదాస్, ప్రదాన కార్యదర్శి మంగిలి పల్లి కిరణ్ కుమార్, కోశాధికారి దొంతుల ఆనంద్ మరియు సభ్యులు చేపూరీ సంతోష్ , పెదూరి శ్రీనివాస్, గంగిశెట్టి రమేష్ , తదితరులున్నారు.

సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలి



నవతెలంగాణ-మద్దూరు

సిపిఎం పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని కోరుతూ, ఆదివారం మద్దూరు మండల కేంద్రంలో సిపిఎం మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనునిత్యం పేద ప్రజల కోసం పోరాడుతున్న ఎర్రజెండా సిపిఎం కు ఓటు వేసి భువనగిరి ఎంపీగా జహంగీర్ ను గెలిపించి పార్లమెంటుకు పంపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అల్ల రమేష్, పిట్టల నరేష్ , అల్ల శ్రీకాంత్, మల్లేశం, పరశురాములు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పది, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మెదక్



ఈనెల 25 నుండి ప్రారంభమయ్యే 10వ తరగతి, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై డిఈఓ రాధాకిషన్ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పరీక్షల నిర్వహణ అత్యంత జాగ్రత్తతో ఏర్పాట్లు చేయాలని, ఏ చిన్న పొరపాటు జరిగినా విద్యార్థుల భవిష్యత్తు పై ప్రభావం చూపుతుందన్నారు. పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రంలోకి చేరుకోవాలన్నారు. జిల్లాలో పదవ తరగతిలో 680 మంది విద్యార్థులకు గాను మెదక్, నర్సాపూర్, తూప్రాన్ లో మూడు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇంటర్మీడియట్ లో 1060 మంది విద్యార్థులకు గాను మెదక్(2), నర్సాపూర్(2), తూప్రాన్(1) మొత్తం ఐదు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ఒక సిట్టింగ్ స్క్వాడ్ ను నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో వైద్య సిబ్బంది, విద్యుత్తు, తాగునీరు, రవాణా సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, ఆర్టీసీ మేనేజర్ సుధా, పోస్టల్ అధికారి దౌలత్ భాషా, విద్యుత్ అధికారి మోహన్ బాబు, మెదక్ టౌన్ సిఐ దిలీప్ కుమార్, పరీక్ష సహాయ కమిషనర్ రామేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అనంతరావుపల్లి లో ఘనంగా గ్రామ దేవతల ప్రతిష్టా మహొత్సవం

- తాజా మాజీ సర్పంచ్ దాసరి మహేందర్

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామంలో నాభి శిలా గ్రామదేవతల ప్రతిష్ట మహొత్సవ కార్యక్రమాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ దాసరి మహేందర్ మాట్లాడుతూ నాభిశిల , శ్రీ దుర్గా మాత, ఎల్లమ్మ మహంకాళి అమ్మ మత్తడి పోచమ్మ , విగ్రహ ప్రతిష్ట మహొత్సవాలు గత మూడు రోజుల నుండి అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తూ ఉన్నారని ఈ మహత్తర కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ గ్రామదేవతల అనుగ్రహంతో అందరూ బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు ఆంజనేయ శర్మ, దుర్గామాత ఆలయ కమిటీ అధ్యక్షులు దావుగారి యాదయ్య, గౌరవ అధ్యక్షులు మహేందర్, ఉపాధ్యక్షులు మల్లేశం యాదవ్, భైరం శివకుమార్, రజనీకాంత్, ప్రభాకర్, కోశాధికారి కొమరయ్య, సత్యనారాయణ, సుధాకర్, బాలన్ రావు, ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, కార్యదర్శి లక్ష్మణ్ రావు, కమిటీ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-చేగుంట



భార్యాభర్తల మధ్య కుటుంబ సంసారిక విషయంలో గొడవలు, దీంతో జీవితం పై విరక్తి చెంది ఇంట్లోనే ఫ్యాన్ కు ఉరేసుకుని మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన చేగుంట పట్టణ కేంద్రం రైల్వే స్టేషన్ రోడ్డు వద్ద ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. ఎస్సై బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన స్వాతి (మాధవి) వయసు 30 సంవత్సరాలు. వృత్తి టైలరింగ్. చేగుంటకు చెందిన వంగ సత్యానారాయణ తో పదిహేడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరి వైవాహిక జీవితానికి కొడుకు కూతురు, సంతానం సంసారం విషయంలో భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతుండేవనీ, భార్యా మాధవి జీవితంపై విరక్తి చెంది ఆదివారం తెల్లవారుజామున వారు నివాసం ఉండే కిరాయి ఇంట్లో గది కాక పక్క గదిలోకి వెళ్లి రెక్కల ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. తమ్ముడు రమేష్ ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై బాలరాజ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వీరికి కుమారుడు సారధి 16 సంవత్సరాలు. కూతురు స్వాతి 13 సంవత్సరాలు.

బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా

- నీలం మధు తోనే నా పయనం
- ఏఎంసి మాజీ డైరెక్టర్ నిమ్మకాయల గణేష్



నవతెలంగాణ -ములుగు: టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నీలం మధుతోనే నా పయనం సాగుతుందని వంటిమామిడి మాజీ ఏఎంసి డైరెక్టర్ నిమ్మకాయల గణేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 2009 నుండి 2024 వరకు టిఆర్ఎస్ పార్టీలో నా ప్రస్థానం కొనసాగిందని కానీ ఇప్పుడు నీలం మధు ముదిరాజ్ తో తన ప్రస్థానం కొనసాగుతుందని అందుకనే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని ఆయన తెలిపారు. రాజీనామా లేఖలో 2009 సంవత్సరం నుండి తెలంగాణ కోసం తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ పిలుపుమేరకు రాస్తారోకోలు ధర్నాలు వంటావార్పులు సకలజనుల సమ్మెలో పాల్గొనడం జరిగిందని 2014 జూన్ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం టిఆర్ఎస్ పార్టీని అధికారంలోనికి తీసుకురావడానికి నా శక్తి మేరకు ప్రధాన పాత్ర పోషించడం జరిగిందన్నారు 2014 నుండి 2024 వరకు ఎంపిటిసి జడ్పిటిసి ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికలలో కష్టపడి పార్టీకి పనిచేయడం జరిగిందని తెలిపారు టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు గ్రామం లో గాని మండలంలో గాని పాలుపంచు కోవడం జరిగిందన్నారు టిఆర్ఎస్ పార్టీ లో ఉన్న సమయంలో పార్టీ కోసం ఒక సైనికుడిగా పనిచేసే విధానాన్ని గాని కష్టపడే తత్వాన్ని గాని గుర్తించి నాకు గ్రామ యువజన అధ్యక్షుడిగా రెం డుసార్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్గా నియమించిన మండల నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ రాజీనామా పత్రంలో వివరించారు నన్ను ప్రోత్స హించిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు నన్ను ముందుండి నడిపించిన నాయకులకు స్నేహితు లకు ధన్యవాదాలు అని తెలిపారు

రాజీనామా చేయడానికి కారణం

ముదిరాజ్ యువజన స్టేట్ సెక్రటరీగా కొనసాగుతుండటం వలన నేను ఒక ముదిరాజ్ బిడ్డగా నీలం మధు ముదిరాజ్ కు సపోర్ట్ చేయాలని నిర్ణయించుకున్నానని అందువలన ఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని రాజీనామా పత్రంలో తెలిపారు.

హనుమాన్ జయంతి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

నవతెలంగాణ-మెదక్



హనుమాన్ జయంతి శోభ యాత్ర నిర్వహించే సమయంలో ప్రజలంతా పోలీసులకు పూర్తి సహకారం అందించాలని మెదక్ జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.కమాండ్ కంట్రోల్ ద్వారా 24/7 పర్యవేక్షణ శోభ యాత్ర సమయంలో సామాజిక మాధ్యమాలలో ఇతరుల మనోభావాలను కించపరచడం చేయరాదని మెదక్ జిల్లా ఎస్పీ బాలస్వామి తెలిపారు. అభ్యంతరకరమైన పోస్టులు, తప్పుడు ప్రచారాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని అన్నారు. హనుమాన్ శోభయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని సంబంధిత, రెవెన్యూ, మున్సిపల్, ఎలెక్ట్రిసిటీ లాంటి అన్నీ శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ విధులు నిర్వర్తించాలని ఎస్పీ పోలీసులను ఆదేశించారు. హనుమాన్ శోభాయాత్ర లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అవసరం ఉన్న ప్రదేశాలలో ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని, ట్రాఫిక్ జాం కాకుండా ప్రతి చౌరస్తా పికెట్స్, ట్రాఫిక్ పాయింట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ర్యాలీ నిర్వహించే సమయంలో ప్రజలు పోలీసు వారికి పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. హనుమాన్ శోభయాత్ర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజా క్షేమం కోసం ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి తనకు అప్పగిం చిన విధులను అంకితభావంతో నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. హనుమాన్ జయంతి శోభయాత్ర శాంతియుతంగా ఊరేగింపులు జరుపుకోవాలని, పోలీసులతో సమన్వయంతో వ్యవహరించాలని నిర్వాహకులకు సూచించారు. మత సామరస్యం కలిగి ఉండాలని పోలీసులకు సహకరించాలని అన్ని వర్గాల ప్రజలకు సూచించారు.

ధాన్యం సేకరణ వేగంగా జరుగుతుంది

- జిల్లాలో రూ. కోటి 50 లక్షలు రైతుల ఖాతాల్లో జమ
- కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-మెదక్

జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 410 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభమయ్యాయని, అన్ని కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం సేకరించటం జరుగ ుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 2,711 రైతుల నుండి 11,632 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. 143 మంది రైతులకు రూ. కోటి 51 లక్షల పేమెంట్ చేయడం జరిగిందని వివరించారు. ప్రస్తుతం అన్నిచోట్ల అకాల వర్షాలు పడుతున్నాయని, అన్ని కేంద్రాలలో సరిపడు టార్పాలిన్ కవర్ లు 410 సెంటర్లలో 3,200 అందు బాటులో ఉంచి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి రక్షణ కల్పిస్తున్నామన్నారు. అకాల వర్షాల దృష్ట్యా ఇంకా అవస రమగు చోట్ల సరిపడు టార్పాలిన్ కవర్ లు సమకూర్చాలని మార్కెటింగ్ శాఖను ఆదేశించినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలులో ఎటువంటి జాప్యం లేకుండా కొనుగోళ్ళు జరిపి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని, ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, 100 శాతం ట్యాబ్ ఎంట్రీ పూర్తీ చేయాలనీ డిఆర్డీవో, డిసివో, డిఏఓ క్షేత్ర స్థాయిలో ధాన్యం కొనుగోలు పర్యవేక్షించు టకు మండల ప్రత్యేక అధికారులను తహశీల్దార్లను నియమిస్తూ ఆదేశా లు ఇవ్వడం జరిగిందన్నారు.

అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్ళను పర్యవేక్షిం చాలని ఆదేశించినట్లు తెలిపారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ఎటువంటి జాప్యం లేకుండా వేగంగా జరగాలని, తడిసిన ధాన్యమును వెంటనే మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లర్లు ధాన్యంలో ఎటువంటి కోతలు పెట్టరాదని తెలిపారు. జిల్లాలో కురిసిన వర్షాల వలన ఎక్కడ దాన్యం ఎక్కువగా తడవలేదని, అయినప్పటికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ), సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. రైతులు అధైర్య పడొద్దని, కొనుగోలు కేంద్రాలలో ప్రతి గింజను కొనుగోలు చేస్తామని, రైతులు దళారుల వద్ద మోసపోకుండా కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏదైనా సమస్యలుంటే రైతులు కంట్రోల్ రూమ్ నెంబర్ 9281103685 కు సంప్రదించాలని కోరారు.

బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజీనామా

నవతెలంగాణ-నార్సింగి



మండల బీఆర్ ఎస్ పార్టీ లో ఉద్యమకారులకు, సీనియర్ నాయకులకు కూడా పార్టీ కార్యక్రమాల సమా చారం ఇవ్వకపోవడం వల్ల మనస్తాపం తో బీఆర్ ఎస్ పార్టీ నార్సింగి మండల ప్రధాన కార్యదర్శి పదవికి నార్సింగి పార్టీ మాజీ ఇంచార్జ్, మాజీ టెలికామ్ బోర్డు మెంబర్, న్యాయవాది అంచనూరి రాజేష్ ఆదివారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడ ుతూ తాను 2004 నుండి పార్టీ లో టీఆర్ఎస్వీ నార్సింగి గ్రామ శాఖ, చేగుంట మండల శాఖ అధ్యక్షుడిగా, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి గా, టెలికామ్ బోర్డు మెంబర్ గా, 2018 సాధారణ ఎన్నికల లో నార్సింగి ఇంచార్జ్ గా, ప్రస్తు తం మండల బీఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా కొనసా గుతున్నానని తెలిపారు. రాజేష్ ఇంకా మాట్లాడుతూ ఇటీవల సాధారణ ఎన్నికల్లో పార్టీ అధికారం కోల్పోయిన నాటి నుంచి, పార్టీ ముఖ్యమైన కార్యక్రమాలకు మండల పార్టీ లో నెంబర్ 2 స్థానం లో ఉన్న తనకే సమాచారం ఇవ్వ కపోవడం, ఇటీవల జరిగిన పార్టీ సభల్లో కూడా కావాలని చివరికి నిమిషంలో పిలవడం వంటి చర్యలు చేసి అవమ ానించేలా చేస్తున్నారని, అలాగే ధర్నా, ఆందోళన కార్యక ్రమాలకు మాత్రం ముందుగానే సమాచారం ఇచ్చి పిలవడం చేస్తున్నారని బాధను వ్యక్తం చేశారు. తన లాంటి పార్టీ సీనియర్, ఉద్యమ నాయకులకే ఇలా అగౌరవ పరిస్తే సామాన్య కార్యకర్తల పరిస్థితి ఏంటని, పార్టీ లో ముఖ్యమైన పదవి లో ఉన్నా విలువ లేనపుడు సామాన్య కార్యకర్తలను పట్టించు కొనే వారు ఎవరని ప్రశ్నించారు. అందుకే తాను కూడా ఇప్పటి నుంచి సామాన్య కార్యకర్త గా ఉంటానని, తాను తన మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నానని పేర్కొన్నారు. తనలా రాజీనామా చేయడానికి చాలా మంది సిద్ధంగా ఉన్నారని, కానీ వాళ్ళు తమ బాధను చెప్పు కోలేకపోతున్నారని చెపారు. గతం లో కూడా ప్రస్తుత దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎంపీ గా ఉన్నపుడు తనకు టెలికామ్ బోర్డు మెంబర్గా మొట్ట మొదటి అవకాశం ఇచ్చారని, అనంతరం మండల పార్టీ పదవి కూడా ఇచ్చిన ఎమ్మెల్యేకు తన వంతుగా 2024 ఎన్నికలలో మనస్ఫూర్తిగా పని చేశానని, ప్రభాకర్ రెడ్డి తనకు ఇచ్చిన గౌరవాన్ని జీవితాంతం మరువలేనని, అందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కానీ మండల పార్టీ లో ఎమ్మెల్యే ఆదేశాలను తప్పుదోవ పట్టిస్తున్న మండల పార్టీ బాధ్యుడికి అసలు నార్సింగి గ్రామ కమిటీ ఉందా లేదా పనిచేస్తుందా పనిచేయడం లేదా అన్న విషయం కూడా తెలియదని, గత ఎన్నికలలో ఆయన వైఖరి వల్ల కొంత మంది ముఖ్యమైన పదవులున్న, ఉద్యమ నాయకులు పార్టీ నుంచి వెళ్లిపోయారని వాపోయారు. ఇప్పటికైనా ఇలాంటి వారిని మార్చి పార్టీ ని, పార్టీ నాయకులను, కార్యకర్తలను కాపాడాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కి మనస్ఫూర్తిగా వేడుకుంటున్నానని అన్నారు.

వివాహానికి పుస్తెమెట్టెలు అందజేత

నవతెలంగాణ-సిద్ది పేట

స్థానిక అంబేద్కర్ నగర్ 37 వ వార్డ్ లో నివసిస్తున్న మున్సిపల్ పారిశుధ్య ఔట్సోర్సింగ్ కార్మికురాలు పిట్టల లక్ష్మీ - లింగంల పుత్రిక వివాహానికి స్థానిక 37 వ వార్డ్ కాంగ్రెస్ నేత, కౌన్సిలర్ సాకి ఆనంద్ పుస్తె-మట్టెలు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం తన వార్డ్ లో ఇప్పటి వరకు ఎంతో మంది పేద అమ్మాయి వివాహాలకు పుస్తే మట్టెలు , ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ప్రజలకి సేవ చేయడంలో ఎంతో తృప్తి కలిగిస్తుందని, సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ముత్యాల బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, జెక్కుల ఎల్లేష్, ఎర్ర చక్రి, సాకి రఘు, తండ నవీన్, బత్తుల పర్ష తది తరులు పాల్గొన్నారు.

నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎన్‌సీ సంతోష్



నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని గ్రామం ప్రజ్ఞాపూర్లో నల్ల పోచమ్మ కాలనీ లో ఆదివారం ముత్యాలమ్మ శ్రీ నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకుడు సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్,ముత్యాలమ్మ ,నల్ల పోచమ్మ విగ్రహాల దాత ముస్త్యాల కిషన్ తో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని,ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగి ఉండాలని కోరుకుంటూ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా నిర్వహించామన్నారు. ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గుండ్ర రామచంద్రం, సైదమొల్ల మల్లేష్, నర్సయ్య, బిక్షపతి,నరేష్,దుర్గయ్య,యాదగిరి, దత్తయ్య, భద్రి,రాజు, గుండ్ర నర్సింలు, సాయిలు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి పై చర్యలు తీసుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆత్తు ఇమామ్



నవతెలంగాణ-సిద్దిపేట

ఎన్నికల నియమాలను ఉల్లంఘిస్తున్న బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆత్తు ఇమామ్ డిమాండ్ చేశారు. సిద్దిపేటలో ఆదివారం ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా పేపర్ కవర్లపై బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి ఫోటోతోపాటు, స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు ఫోటోలను జతచేసి కవర్లను ముద్రించి పండ్ల దుకాణాల్లో, కిరాణ్ షాపులలో ఇస్తున్నారు అని అన్నారు. ఇంత జరుగుతున్నా ఎన్నికల సంఘం అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని అన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రచారం నిర్వహిస్తున్న వెంకట్రామిరెడ్డి ని అనర్హుడిగా ప్రకటించాలని కోరారు. ఎన్నికల సంఘం దృష్టికి కూడా తీసుకువెళ్తానని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి అతనిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బుచ్చిరెడ్డి, సతీష్ గౌడ్, మెరుగు రాజు, గయాజుద్దీ, రాషాద్, వహబ్, అర్షాద్, సలీం, ఇమ్రాన్ అలీ, తిరుపతిరెడ్డి, అజ్మత్, బబ్బు పాల్గొన్నారు.

జాబ్ కార్డులున్నా పనులు సున్నా

నవతెలంగాణ -గజ్వేల్

మల్లన్నసాగర్ ప్రాజెకు నిర్వాసితులు ఇప్పుడు ఉపాధి లేక విలవిలాడుతున్నారు. ఉపాధి హామీ పథకం కింద జాబు కార్డులు ఉన్న వారికి ఉపాధి సున్నాగా మారింది. ప్రాజెక్టుల కింద గ్రామాలను భూములను కోల్పోయిన నిర్వాసితులకు ఇప్పుడు ఉపాధి కరువైంది. మహిళలు ఆటోల్లో దూరప్రాంతాలకు వ్యవసాయ పనులకు వెళ్లొస్తుండగా పురుషులు మాత్రం ఇంటిపట్టునే ఉండాల్సి వస్తుంది. వారి నివాసాలు గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఉండటం, ఇక్కడ పనులు లేకపోవటంతో వీలు లేకుండా పోయింది. మూడేళ్లుగా ఎవరూ పట్టిం చుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి పనులు, వ్యవసాయ పనులు మినహా ఇతర పనుల్లో వారికి అవగాహన లేదు. కొమురవెల్లి మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్మాణం కారణంగా కొండపాక మండలం సింగారం, ఎర్రవల్లి, తొగుట మండలం పల్లెప హాడ్, వేములఘాట్, ఏటిగడ్డకిష్టాపూర్, లక్ష్మాపూర్, బంజేరుపల్లి, తండాలు తదితర గ్రామాలు పూర్తిగా ముంపునకు గురైన విషయం తెల్సిందే. నిర్వాసితులకు అప్పటి ప్రభుత్వం గజ్వేల్- ప్రజ్ఞా పూర్ మున్సిపల్ పరిధి సంగాపూర్, ముత్రాజ్పల్లి మధ్య కాలనీలు నిర్మించింది. మూడేళ్ల కిందట. వారు సొంత గ్రామాలను వదిలి కొత్త నివాసాల్లోకి మకాం మార్చారు. కొందరు చిరు వ్యాపా రాలు, దుకాణాల్లో గుమస్తాలుగా మారి ఉపాధి పొందుతున్నారు. రైతులు ఇతర పనుల్లో ఇమడ లేక ఇంటి వద్ద ఉంటున్నారు. ఇటీవల నిర్వాసితులకు ఉపాధి చూపాలని ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ప్రస్తుతం ఏటిగడ్డకిష్టాపూర్లో 1553, లక్ష్మా పూర్లో 200, బంజేరుపల్లిలో 458, వేములఘా ట్ 1,600, పల్లెపహాడ్లో 1,169, ఎర్రవల్లి, సింగారం గ్రామాల్లో మరో 1,500 వరకు ఉపాధి హామీ జాబ్కార్డులున్నాయి. ఈ కుటుంబాలకు పనులు దొరకని పరిస్థితి ఉంది. గత నెల కొందరు గజ్వేల్ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేశారు. అడ్డా మీద కూలీ పనులకు వెళ్లినా వారంలో రెండు రోజులైనా పనులు దొర కటం లేదని రైతులు వాపోతున్నారు. ఉపాధి హామీ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని నిర్వాసితులు కోరుతున్నారు. ఇప్పటికైనా



ప్రభుత్వం స్పందించి ఉపాధి హామీ పనులు జరిగే విధంగా చూడాంటున్నారు

బీజేపీ పార్టీలోకి చేరిన మర్కుక్ యువకులు



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ గ్రామ యువకులు శుక్రవారం బీజేపీ మర్కుక్ మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సందీప్ రెడ్డి,నాంచిగారి వెంకట్, దర్శనాల స్వామి ,రంగా కరుణాకర్, బాల్ రెడ్డి,తులసి మహేష్,బయ్యోల్ల వంశీ, కార్యకర్తలు ,తదితరులున్నారు.

కొముురవెల్లి మల్లన్నకు లక్ష విరాళం అందజేత

- ప్రముఖ వ్యాపార వేత్త ఇనుకొండ చంద్రా రెడ్డి

నవతెలంగాణ-మర్కుక్, కొమురవెల్లి



మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో వ్యవసాయ క్షేత్రం గల ప్రముఖ వ్యాపార వేత్త ఇనుకొండ చంద్రా రెడ్డి మనవడు బావిక్ రెడ్డి జన్మదినం సందర్భంగా కొమురవెల్లి మల్లన్నను తమ కుటుంబ సభ్యులుతో ఆదివారం దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం ఆలయ అభివృద్ధికి లక్ష నూట పదహారు రూపాయలు విరాళం ఆలయ చైర్మన్ కు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి తమకు సేవ భాగ్యం కలిగినందు ఎంతో సంతోషంగా ఉందన్నారు. వారితో పాటు బీఆర్ఎస్ బీసీ సెల్ మండాలధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ తదితరులున్నారు.

బడి చివరి రోజున విద్యార్థులకు ప్రగతి పత్రాలు అందచేయాలి



నవతెలంగాణ-నంగునూరు

ఈ నెల 23 పాఠశాలలకు చివరి దినం సందర్భంగా 1 నుండి తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఫలితాలను ప్రగతి పత్రంలో వేసి వారికి అందచేయాలని మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా శాఖ ఉన్నత అధికారుల ఆదేశానుసారం పాఠశాలల పున్యప్రారంభం రోజు వరకు పాఠశాలలో జరుగుతున్న పనుల్ని ప్రజాప్రతినిధుల సహకారంతో పూర్తి చేసే విధంగా కృషి చేయాలన్నారు. అదేవిధంగా వేసవి సెలవుల్లో పాఠశాలను పరిశుభ్రంగా వుండే విధంగా చూసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా వినోద్ కుమార్ గెలుపు ఖాయం

- బిఆర్ఎస్ మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్

నవతెలంగాణ - హుస్నాబాద్ రూరల్



కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా బోయిన పల్లి వినోద్ కుమార్ గెలవడం ఖాయమని బి అర్ ఎస్ పార్టీ మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమలు కాని హామీలతో ప్రజలను మోసగించి కాంగ్రెస్ గద్దె నిక్కిందన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి పార్లమెంటు ఎలక్షన్లో ఓట్లు అడగాలన్నారు. రైతులు పండించిన వడ్లకు రూ .500 బోనస్ ఈ సీజన్ లోనే చెల్లించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా మహిళలకు ప్రతినెల మహాలక్ష్మి పథకం రూ .2500 వందలు చెల్లించాలన్నారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో బోయిన్ పల్లి వినోద్ కుమార్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ప్రజలు బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి వినోద్ కుమార్ ను గెలిపిస్తారని అన్నారు.

సింహ వాహనంపై ఊరేగింపు..



నవతెలంగాణ-బెజ్జంకి

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సాల్లో మండల కేంద్రంలోని ఆలయ భక్త బృందం ఆదివారం లక్ష్మీనరసింహ స్వామి ఉత్సవ విగ్రహాలనూ సింహ వాహనంపై ప్రధాన వీదుల్లో ఊరేగించారు.ప్రజలు దర్శించుకున్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ అక్కరవేణీ పోచయ్య,ఐలేని శ్రీనివాస్ రెడ్డి,అర్చకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాతోనే దేశాభివృద్ధి..



నవతెలంగాణ-మర్కుక్

దేశంలో భారతీయ జనతా పార్టీ ,ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో అనేక సంక్షేమ పథాకాలు ప్రవేశపెట్టి,దేశాన్ని అభివృద్ధి పథంలో నిలిపారని బిజెపి మండల ప్రదాన కార్యదర్శి రాజేందర్ సింగ్ అన్నారు.ఆదివారం మండల బీజేవైఎం మండల అధ్యక్షులు పంజా మధు ఆధ్వర్యంలో యువ చౌపాల్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు యువతకు, నూతన ఓటర్లతో భారతీయ జనతా పార్టీ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం ఉపాధ్యక్షులు పాపోల్ల కొండల్. తత్తరి రవికుమార్,బీజేవైఎం ప్రదాన కార్యదర్శి కొండ బాలకష్ణ , స్వామి గౌడ్ ,కానమైన రమేష్ ,కాశరమైన మహేష్ , చింతకాయల నాగరాజు ,మహేందర్ ,సీర బోయిన రాజు యాదవ్,సంతోష్ కుమార్ ,క్రాంతి కుమార్, అశోక్, మైసిగారీ బాలకృష్ణ, సంతోష్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి,సాయినాథ్,ప్రవీణ్, సాకేత్, వెంకటేష్,స్వామి, కరుణాకర్, మహేష్ , తదితరులున్నారు.

మనసున్న మారాజు రచర్ల నరేష్

నవతెలంగాణ- జగదేవపూర్



జగదేవపూర్ మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామానికి చెందిన వేముల సిద్ధవ్వ బిక్షపతి దంపతుల కూతురు పునర్విక (దివ్య) వివాహమునకు హాజరైన చాట్లపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ రాచర్ల నరేష్ తన సొంత ఖర్చులతో పుస్తే మెట్టలు అందజేశారు. గ్రామంలోని ప్రజలకు సేవ. చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లారు. గత ఐదు సంవత్సరాలు గా తన వంతుగా గ్రామంలో పెళ్లి చేసుకుంటున్న ప్రతి ఆడ కూతురు వివాహానికి పుస్తెమట్టెలు అందించడం జరుగుతుంది అన్నారు. పుస్తె మట్టెలు బహూకరించి నందుకు గాను తల్లిదండ్రులు నరేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందించిన వారిలో ఎంపీటీసీ కావ్య దర్గయ్య,నాయకులు భూమల్ల లింగం తదితరులు ఉన్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో బీఆర్ఎస్ ఖాళీ కావడం ఖాయం

- కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు విజయాన్ని ఎవరు ఆపలేరు
- డిసిసిబి మాజీ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

ఉమ్మడి మెదక్ జిల్లాలో బి ఆర్ ఎస్ పార్టీ ఖాళీ కావడం ఖాయమని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ గంగు మల్ల ఎలక్షన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను నమ్ముకున్న వారందరూ మోసపోయారని వారందరూ పార్టీ నుండి బయటకు వస్తున్నారని ఆయన విమర్శించారు. పార్లమెంటు ఎన్నికలలోపే మెదక్ జిల్లాలో బి ఆర్ ఎస్ పార్టీ 90శాతం ఖాళీ అవుతున్నది ఆయన అన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారిని కేసీఆర్ ఆయన అల్లుడు హరీష్ రావు గుర్తించడం లేదని అందుకే పార్టీని అందరూ వీడుతున్నారని ఆయన అన్నారు. గజ్వేల్ శాసనసభ ఎన్నికల్లో గజ్వేల్ ఎమ్మెల్యేగా తనకు అవకాశం ఇస్తానని కెసిఆర్ మోసం చేసినట్లు ఆయన మండిపడ్డారు. నర్సాపూర్ నుండి మదన్ రెడ్డికి గజ్వేల్ నుండి ఎలక్షన్ రెడ్డి లకు టికెట్లు ఇస్తానని అనేకసార్లు చెప్పిన కేసీఆర్ మాట మారుస్తూ మూడుసార్లు గజ్వేల్ నుండి పోటీ చేశారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రజలే కెసిఆర్ కు తగిన బుద్ధి చెప్తారని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తలను ఆ పార్టీలో బానిసలుగా చూస్తున్నారని ఆయన విమర్శించారు. కెసిఆర్ మోసాన్ని గమనించి అంద రూ బయటకు వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు విజయాన్ని ఎవరు ఆపలేరని ఆయన చెప్పారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థి లక్ష మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. గజ్వేల్ సిద్దిపేట, దుబ్బాక, నర్సాపూర్, మెదక్, సంగారెడ్డి, పటన్ చెరువు నియోజకవర్గాల్లో కెసిఆర్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు పేదల పెన్నిధి అని బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి ప్రజలను పీల్చుగా తిన్నారని ఆయనకు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. బిజెపి ఉమ్మడి మెదక్ జిల్లాలో అడ్రస్ లేదన్నారు. బిజెపి పార్టీకి ఓట్లు వేసే నాయకులు కార్యకర్తలు ఎక్కడున్నారని ఆయన విమర్శించారు.



పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్‌రామ్ రెడ్డి విజయానికి కృషి

- మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవీందర్

నవతెలంగాణ-గజ్వేల్

మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి విజయానికి కృషి చేస్తామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవీందర్ అన్నారు. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్, మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు నాయకత్వంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో పార్లమెంటు ఎన్నికల్లో భారీ మెజార్టీ తీసుకొస్తామని ఆమె అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డుతోపాటు ఇతర వార్డులో భారీ మెజార్టీ తీసుకొచ్చామని అదే మెజార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో తీసుకొస్తామని ఆమె అన్నారు. అదేవిధంగా 20 వార్డులో వచ్చిన మెజార్టీ ఎక్కువగా తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ మెదక్ స్థానాన్ని దక్కించుకుంటుందని ఆమె చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలో ఒకటి రెండిటికీ పరిమితమైందన్నారు. కెసిఆర్ నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గం తోపాటు మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని కేసీఆర్ వైపే ప్రజలు ఉన్నారని ఈ పార్లమెంటు ఎన్నికలు నిరూపిస్తాయన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని తెలంగాణ అభివద్ధి చేసింది కేసీఆర్ మాత్రమేనని ఆమె చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసిఆర్ 14 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికి సిద్ధమయ్యారని 10 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఒక గుర్తింపు వచ్చేలా పరిపాలన చేసిన తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కరే అని అన్నారు. అభివద్ధి సాధ్యపడేది ఆ ప్రాంతం మీద పట్టు ఉండాలన్నారు. కాంగ్రెస్ బిజెపి ఓట్ల రాజకీయాల కోసం తప్ప అభివద్ధి ఎరగని పార్టీలు అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజలు కేసీఆర్ వైపు ఉన్నారని ఆమె పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు ఇల్లు అందేలా అధికారులు కషి చేస్తున్నారన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి వెంకటరామిరెడ్డిని గెలిపించాలని ఆమె కోరారు.



లబ్ధిదారులతో రాజకీయాలు మానుకోండి

- పూర్తి ప్యాకేజీ వచ్చిన తర్వాత ఇండ్లు ఖాళీ చేస్తాం

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో ప్రభుత్వంలో పని చేసిన అధికారులు, నాయకులు కలిసి రాజకీయాలు చేస్తున్నారని మల్లన్నసాగర్ నిర్వాసితులు హైతోద్దీన్, శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం గజ్వేల్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం పూర్తి ప్యాకేజీ, ప్లాట్లు ఇవ్వకుండానే గజ్వేల్ కి తరలించినట్లు వారు చెప్పారు. గతంలోనే పూర్తి ప్యాకేజీ, పూర్తిస్థాయిలో ప్లాట్లు వచ్చిన తర్వాతనే ఖాళీ చేయాలని గత ప్రభుత్వంలో ఉన్న అధికారులు అప్పటి కలెక్టర్ వెంకట్రామిరెడ్డి చెప్పిన విషయాలే తాము చెప్తున్నామన్నారు. ప్రభుత్వం మారడంతో కొందరు అధికారులు దీని రాజకీయంగా ముందుకు వేసుకొని తమ మీదికి గజ్వేల్ లబ్ధిదారులను రెచ్చగొడుతున్నారని వారు పేర్కొన్నారు. ఏడున్నర లక్షల ప్యాకేజ్ ఇచ్చినప్పటికీ ఇల్లు నిర్మించుకునేందుకు రూ 5.4 లక్షలు ఇవ్వలేకపోయారన్నారు. అందుకే నిర్వాసితులను ఖాళీ చేయడం లేదన్నారు. చెక్కులు సైతం సరి చేయలేకపోయినట్లు వారు గుర్తు చేశారు. మల్లన్న సాగర్ నిర్వాసితులను ఇబ్బందులు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా గజ్వేల్ లో మల్లన్న సాగర్ నిర్మించినట్లు మాజీ మంత్రి హరీష్ రావు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాజు రహదారి పొడువున మల్లన్న సాగర్ నిర్వాసితులను అక్కడికక్కడ నిర్మాణ చేపడితే ఉపాధి దొరికేదని వారు పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణానికి తీసుకొచ్చి వదిలేస్తే ఉపాధి లేక ప్రాణాలు కోల్పోతున్నారని వారు గుర్తు చేశారు. రాజకీయ లబ్ధి కోసమే మల్లన్న సాగర్ నిర్వాసితులను, గజ్వేల్ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను గత ప్రభుత్వంలో ఉన్న అధికారులు, నాయకులు వాడుకునే ప్రయత్నం చేస్తున్నారని వారు అన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పూర్తి సమస్యలు వివరిస్తామని వారు చెప్పారు. మంత్రి దామోదర రాజనర్సింహ మల్లన్న సాగర్ నిర్వాసితుల కోసం అనేక పోరాటాలు సాగించినట్లు నిర్వాసితులు గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత దామోదర్ రాజనరసింహతో కలిసి ముఖ్యమంత్రి వద్దకు వెళ్తామని వారు చెప్పారు. మెదక్ పార్లమెంటు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి పార్లమెంటు స్థానానికి పోటీ చేయడం బాగుండ లేదన్నారు. ఆయన పోటీ నుండి విరమించుకోవాలన్నారు. నామినేషన్ దాఖలు చేయలేదు కాబట్టి పునర్ ఆలోచన చేయాలని వారు పేర్కొన్నారు. మల్లన్న సాగర్ నిర్వాసితులను వెంకట్రామ్ రెడ్డి నిలువుగా ముంచినట్లు వారు గుర్తు చేశారు. నిర్వాసితుల మీద అనేక కేసులు పెట్టించారని వారు ఆరోపించారు. నిర్వాసితులపై 307 కేసులు ఎన్నో పెట్టించి భయాందోళన గురిచేశారని వారు గుర్తు చేశారు. అలాంటి వ్యక్తి పార్లమెంటు అభ్యర్థిగా కొనసాగడం విడ్డూరంగా ఉందని వారు పేర్కొన్నారు. నిర్వాసితులతో మాట్లాడదలుచుకుంటే మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డి మల్లన్న సాగర్ కాలనీ కొచ్చి మాట్లాడాలని వారు పేర్కొన్నారు. చిల్లర మాటలు మానుకోవాలని వారు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మల్లన్న సాగర్ నిర్వాసితులు కృష్ణ, అశోక్, తిరుపతి, బాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో ఖాళీ అవుతున్న బీజేపీ

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గం లో బిజెపి నాయకుల మధ్యన మనస్పర్ధలు రావడంతో రోజురోజుకు బిజెపి ఖాళీ అవుతుంది. ముఖ్యంగా బిజెపిలో క్షేత్రస్థాయిలో ఉన్న దశాబ్దాలుగా పాతకపోయినా నాయకులు ఉండడంతో ఇటీవల బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీ నుండి ఇతర పార్టీల నుండి వచ్చిన నాయకులు బిజెపిలో చేరడంతో అసెంబ్లీ ఎన్నికల్లో పాత నాయకులను ఎవరు పట్టించుకోకపోవడం వల్ల వెళ్లినట్లు విమర్శలు వస్తున్నాయి. గజ్వేల్ నియోజకవర్గంలో 9 మండలాల్లో బిజెపి కార్యకర్తలు నాయకులు ఇతర పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ముఖ్యంగా బిజెపి పార్టీలో ఫౌండర్ గా దశాబ్దాల క్రితం చేరిన వారు అసెంబ్లీ ఎన్నికల ముందు చాలామంది చేరిన వారిని సీనియర్లను వేరుగాపాటు చూడడంతో అసంతృప్తి గురైన వివిధ పార్టీలో ఉన్న సీనియర్లు బిజెపిలో చేరారు. కానీ వారికి బిజెపిలో సముచిత స్థానం కల్పించకపోయిన సరేగాని పార్టీలో ఫౌండర్ గా ఉన్న వ్యక్తులు నుండి విమర్శలు రావడంతో వివిధ పార్టీలకు జారుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత బిజెపి నుండి ఇతర పార్టీలకు వేలాదిమంది కాంగ్రెస్ పార్టీలోకి చేరిన సంఘటనలు అనేకం ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్ అసెంబ్లీ స్థానం ఈటెల రాజేందర్ పోటీ చేయడంతో బీసీ నినాదం ఉవ్వెత్తున లేచింది, ఆ తర్వాత తగ్గుతూ వచ్చింది, బీసీ నినాదం, ముదిరాజ్ నినాదం రోజురోజుకు తగుతూ వచ్చింది. పార్లమెంటు ఎన్నికల్లో ఈ ప్రభావం చూపనున్నట్లు పార్టీ నాయకులు అంటున్నారు. ఇందులో భాగంగా అసెంబ్లీ ఎన్నికల ముందు బి ఆర్ ఎస్ పార్టీ నుంచి బిజెపికి వచ్చిన మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ తన అనుచరులతో కాంగ్రెస్లో చేరడంతో బిజెపి పార్టీకి పెద్ద దెబ్బ అని చెప్పాలి. ఎన్నికల ముందు గాడి పల్లి భాస్కర్ కాంగ్రెస్లో చేరడం కాంగ్రెస్కు ఎంతవరకు లాభం వస్తుందో వేచి చూడవలసిన అవసరం ఉంది.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణం లో పలు వివాహది శుభాకార్యాల కు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆదివారం రెడ్డి సంఘం లో, పోలీస్ కన్వెన్షన్ హాల్, కొండ మల్లయ్య చంద్రమౌళి గార్డెన్, నిమ్రా గార్డెన్, నందాల వెంకట లక్ష్మి గార్డెన్, సిసి గార్డెన్ జరిగిన వివాహలకు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్ రోజా రాధాకష్ణ శర్మ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, రవీందర్ రెడ్డి, ఇతర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గ్రామ దేవతలైన ఎల్లమ్మ, పెద్దమ్మ, సౌడాలమ్, మహంకాళమ్మ, మహాలింగేశ్వర స్వామి విగ్రహాల ప్రతిష్ఠోత్సవాలు పండితులు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా ప్రతిష్టించారు. ఉదయం 9 గంటలకు అమ్మవార్లను పండితులు భక్తుల మధ్య అంగరంగ వైభవంగా ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు, భక్తులు , మహిళలు అమ్మవార్లను పూజించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒకేరోజు ఐదు దేవాలయాలలో విగ్రహ ప్రతిష్ట చేయడంతో దౌలాపూర్ గ్రామంలో ఆధ్యాత్మిక కళ సంతరించుకుంది. మధ్యాహ్నం రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి గ్రామం చేరుకొని విగ్రహ ప్రతిష్ట జరిగిన అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతలకు ఒక్కొక్క దేవతకు ఒక చరిత్ర ఉందని వివరించారు. గ్రామాలను రోగాల బారిన పడకుండా గ్రామ దేవతయై రక్షిస్తుందని భక్తుల బలమైన నమ్మకం అని



వివరించారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని కోరారు. దైవభక్తితో మనశ్శాంతి, మానసిక ప్రశాంతత కలుగుతుందని చెప్పారు. అలాగే కోరుట్ల మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. సాయంత్రం అమ్మవార్లకు గ్రామ ప్రజలు బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కృష్ణ, సాయిలు, పుల్లయ్య ఉప్పల్ రెడ్డి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని చీలాపూర్ గ్రామంలో ఎస్సీ సంఘ ఆధ్వర్యంలో అదివారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు ఊరేగింపుగా వేళ్లి గ్రామ దేవత పోచమ్మ ఆలయం వద్ద ప్రజలు అయురారోగ్యాలతో జీవనం సాగిస్తూరైతులు సాగుచేసిన పంటలతో ఆశించిన దిగుబడులను సాధించి పురోగతి సాధించాలని బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.



సిద్దిపేట ప్రజలంతా కాంగ్రెస్ వైపే

- కాంగ్రెస్ పథకాలే ప్రజల ఆదరణ
- మెదక్ ఎంపీగా కాంగ్రెస్ గెలుస్తుంది
- సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ



నవతెలంగాణ -సిద్దిపేటరూరల్

సిద్దిపేట ప్రజలంతా కాంగ్రెస్ వైపే నడుస్తున్నారని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. ఆదివారం సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు మాజీ ఎంపీటీసీ సంతోషి మహేష్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ సిద్దిపేట ప్రజలు బీఆర్ఎస్ ను నమ్మడం లేదని కాంగ్రెస్ వైపే చూస్తున్నారని మెదక్ ఎంపీగా నీలం మధు గెలుస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరుతుందని అన్నారు. మళ్లీ ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని ప్రజలు సంతోష పడుతున్నారని అన్నారు. ప్రజలంతా ఏకమై మెదక్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు గరిపల్లి రాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు కనకయ్య గౌడ్ సీనియర్ నాయకుడు మందపాండు తదితరులు పాల్గొన్నారు.